స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి 15 నంచిక 135 | హైదరాబాద్ శుక్రవారం | 25-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

లారీ ప్రమాదంలో నలుగురి మృతి

రామకృష్ణాపురం వద్ద సంఘటన

హైదరాబాదు మే 24: వాడపల్లి తిరుగుతున్న ఒక లారీ తలక్రిందులయిన ప్రమాదంలో నలుగురు చనిపోయారు. ఇద్దరుతీవ్రంగా గాయపడినారు.

కర్నూలుజిల్లా రామకృష్ణాపురం వద్ద ఈ ప్రమాదం నిన్న సంభవించింది.

కోలారు గనులలో ప్రేలుడు వలన ఇద్దరి మృతి

కోలారుగనులు, మే 24: నిన్న నందిదుర్గ గనిలో ఒక ప్రేలుడు ప్రమాదం వలన కోలార్ బంగారు గని కార్మికు లిద్దరు చనిపోయారు. నలుగురు గాయపడినారు. చనిపోయినవారి కళేబరాలింకా దొరుకలేదు.

శ్రీ వెంకటేశ్వర వస్త్రాలయం

అందమైన దుస్తుల కేంద్రం

(సోర్ ప్రాపర్టీస్: కంచ వెంకయ్య)

నేడు రాత్రి 8.30 గం. లకిడీకాపూల్ బస్టాండ్ వద్ద విజయ్ మైసూర్ కిస్ లిడ్డింగ్ ఆవరణలో (శ్రీ ధనలక్ష్మి మరియు సరస్వతి పూజతో) ఒకరు ప్రారంభోత్సవమునకు

బంధుమిత్ర సపరివారముగా విచ్చేయ గోరుచున్నారు

రేపు సా॥ 5.00 నుండి 9.00 గం. మధ్యన పాసుపారికి దయచేయగలరు.

దేశంలో ఆహారసమృద్ధి, స్థిరమైనధరలు ఉన్నట్లు శ్రీ పాటిల్ ప్రకటన

ఇక సాగుబడి క్రిందికి భూమిని తేనక్కరలేదనీ ప్రజలు ఆహార అలవాట్లు మార్చుకొంటే చాలుననీ వివరణ

జపాన్ నుండి భారత దేశానికి అదనపు సహాయం

10 నుండి 15 మిలియన్ డాలర్ల మేరకు లభింపజేసేందుకు జపాన్ ప్రభుత్వ నిర్ణయం

టోకియో, మే 24

భారత దేశానికి వాణిజ్య ఋణం క్రింద అదనంగా మరో 10 నుండి 15 మిలియన్ డాలర్ల మేరకు సహాయ పడేందుకై జపాన్ ప్రభుత్వం నిర్ణయించిందని "నిహోన్ కెయిజాయ్" నిన్న ఉదయం వెల్లడించింది.

శుక్రవారం వాడు వాషింగ్టన్‌లో ప్రారంభం కానున్న "ఇండియా క్లబ్" దేశాల సమావేశంలో పై ప్రతిపాదన చేయబడుతుందట.

ఇంతవరకు భారతదేశానికి 2,225 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఇచ్చుటకు ఏడ్ ఇండియా క్లబ్ దేశాలు అంగీకరించినవని, అందు జాపాన్ 80 మిలియన్ డాలర్లను యిస్తుందని "నిహోన్ కెయిజాయ్" పత్రిక పేర్కొన్నది. ఇప్పుడు భారతదేశం విదేశాలనుండి 6,700 మిలియన్ డాలర్లను పొందుచున్నది.

జపాన్ యింతకుముందు యిచ్చిన ఋణమునకు యెట్టి షరతులు విధించిందో అట్టి షరతుల క్రిందే యిపుడు యివ్వదలిచిన ఋణం కూడ యివ్వబడును.

ఏడ్ ఇండియా క్లబ్ దేశాలకు అమెరికా, కెనడా, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, జపాన్ యీ నెల 28, 29 తేదీలలో వాషింగ్టన్‌లో సమావేశ మౌతాయి.

ఇండియా-పాకిస్తాన్ వాణిజ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ మే 24

న్యూఢిల్లీలో ప్రస్తుతం జరుగుతున్న ఇండియా-పాకిస్తాన్ వాణిజ్య సంప్రదింపులు ఇప్పటివరకు సంతృప్తికరంగానే ఉన్నాయని నేడు లోకసభలో అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయిషా తెలిపారు.

పాకిస్తాన్ భారతదేశం నుండి ఎక్కువ సరుకుల కొనాలని మనం అభిలషిస్తున్నామని శ్రీ షా ఈ సందర్భంలో వేయబడిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

దేశవిభజన జరిగిన తొలిరోజులలో పాకిస్తాన్‌తో భారతదేశ వ్యాపారం రు. 140 కోట్ల నుండి 150 కోట్లవరకు ఉండేది. ఇప్పుడది క్రమంగా రు. 15 నుండి 20 కోట్లకు తగ్గిపోయింది.

ఎస్.ఎస్. దాస్ వేసిన ప్రశ్నకు శ్రీ షా సమాధానమిస్తూ ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఎగుమతి దిగుమతులు బాగా అభివృద్ధి పొందాలని తాము వాంఛిస్తున్నామన్నారు.

డాక్టర్లు లేకుండానే ఆస్పత్రుల నిర్వహణ!

చండిగఢ్, మే 24

పంజాబ్ రాష్ట్రంలో 61-62 లో 90 ఆసుపత్రులు ఆరు నెలలకు పైగా డాక్టర్లు లేకుండానే నడిచాయని పంజాబ్ శాసన మండలిలో ఆరోగ్యమంత్రి బ్రిష్ భాన్ తెలిపారు.

అల్జీరియాలో పౌర హక్కులు పునః స్థాపన

ఫ్రెంచి మంత్రివర్గ నిర్ణయం

ప్యారిస్, మే 24

అల్జీరియాలో జులై 1 న జరుపబడగల రిఫరెండానికి ప్రాతిపదికచర్యగా అల్జీరియాలో పౌర హక్కులను పునః మంజూరు చేస్తూ ఫ్రెంచి మంత్రివర్గం నేడొక డిక్రీ ఆమోదించింది.

అల్జీరియా నుండి ఫ్రాన్స్‌కు వచ్చే ఫ్రెంచి కుటుంబాలకు అడ్వాన్స్‌లు ఇవ్వడానికి కూడా ఆమోదింపబడింది.

రహస్య సైనిక సంస్థ వాయకుడు రావుల్ సలాన్‌కు ఉరిశిక్ష విధించబడిన దున వార్త మూడో పేజీలో)

ఫ్రాన్స్‌లో ఎట్టి శాంతిభంగకర పరిస్థితులూ ఏర్పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త లన్నింటిని గురించి కూడా మంత్రివర్గం నేడు నిర్ణయాలు గైకొని ఉత్తర్వులిచ్చింది.

ప్రతిపంట నిల్వలో 1953 కన్న తగ్గుదల

పెక్కు దేశాలలో డిమాండు పెరిగిందని అంతర్జాతీయ సలహా కమిటి ప్రకటన

వాషింటన్, మే 24

ఈ సంవత్సరము ప్రపంచ ప్రతి నిల్వలు 1958లో ఉన్న నిల్వలకన్నా తగ్గిపోగలవని అంతర్జాతీయ ప్రతి సలహా కమిటి తెలిపింది. ఈ కమిటి సమావేశాలు ఇక్కడ పదిరోజుల పాటు జరిగినవి.

ఈ సంవత్సరము ప్రతి పంచిన పంచిన స్థల విస్తీర్ణము ప్రతివినియోగం ప్రతిధర యథాప్రకారం నిలకడగానే ఉన్నదని ఆయా దేశాలు తాము ఎగుమతిచేసే ప్రతిని ఈపుడు గూడా ఎగుమతి చేసినా వినియోగము పెరిగిపోతున్నదని ఈ కమిటి చేసిన ప్రకటనలో తెలుపబడింది కొన్ని దేశాలలో ప్రతిపంట చెడిపోవడం. కొన్ని దేశాలలో ప్రతి ఎక్కువ పండకపోవడము, నిల్వయి మరియు డిమాండు పరిస్థితిపై ఒత్తిడి పెరుగుతున్నదని వీటికితోడు రవాణాసమస్యలు ఉండనే ఉన్నాయని గూడా ఈ కమిటి పేర్కొన్నది. ఈ అంతర్జాతీయ ప్రతి సలహా కమిటిలో 88 దేశాలు ఉన్నాయి. ఇది ఉత్పత్తి ఎగుమతి దిగుమతులు వాణిజ్యాన్ని గూర్చి చర్చిస్తుంది.

విజయవంతంగా కార్పెంటర్ రోదసీయాత్ర

కేప్ కానవరల్, మే 24

అరోరా-7 అను అంతరిక్ష నౌకలో నేడు రోదసీయాత్రకై మాల్కం స్కాటు కార్పెంటరును అమెరికా పంపింది.

గత శనివారంనాడే జరుగవలసి ఉన్న యీ ప్రయోగం వాతావరణ పరిస్థితు లవల్ల వాయిదావేసి నేడు విజయవంతంగా జరుపబడింది. కార్పెంటర్ వయస్సు 37. అతడు అంతరిక్ష నౌకలో ప్రవేశించిన తర్వాత గంటన్నరకు ప్రయోగం జరిగింది

ఈ అంతరిక్ష నౌక మూడుసార్లు భూప్రదక్షిణం చేయడానికి ఉద్దేశించబడింది. మూడుప్రదక్షిణాలు పూర్తయి ఈ రాత్రి 10-43 లకు కార్పెంటర్ రోదసీ పునఃప్రవేశానికై తన అధీనంలోని రాకెట్‌ను వదిలాడట.

హిమాలయ పర్వతారోహణకు మళ్లీ ప్రయత్నం

న్యూయార్క్, మే 24

1963 మార్చిలో హిమాలయ పర్వతారోహణకు మళ్లీ ప్రయత్నించనున్నట్లు ఎవరెస్టు విజేత సర్ ఎడ్మండ్ హిలేరి తెలుపుతున్న ఇచట ప్రకటించాడు

హిమాలయ పర్వతప్రాంతమందలి ఖ్యాంగ్‌లోని గ్రామంలో నేపాల్ షెర్పాలకు పర్వతారోహణ శిక్షణ పాఠశాలను హిలేరి యేర్పాటు చేస్తాడట పాఠశాల భవన నిర్మాణానికి, పర్వతారోహణకు అమెరికా ప్రచురణ సంస్థ "వర్ల్డు బుక్ ఎన్ సైక్లోపిడియా" కొంతవరకు సహాయం చేస్తుంది. మొదట ఆ సంస్థ 50 వేల డాలర్ల విరాళమిస్తుందని హిలేరి చెప్పాడు.

విద్యార్థు లందరికీ సీట్లుదొరికే ఏర్పాట్లు

క్రింది తరగతులకు సంబంధించినంత వరకు ప్రయాస ఉండబోదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 24

క్రింది తరగతులలో ప్రభుత్వ పాఠశాలలందు ప్రవేశం దొరకని విద్యార్థి ఉండకుండా చూసేందుకు విద్యాశాఖ అన్ని ప్రయత్నాలూ చేస్తున్నదనీ, తానీ విషయంలో విద్యామంత్రితో, విద్యాశాఖ కార్యదర్శితో సంప్రదించాననీ ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డినేడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ప్రయివేటు ఎయిడెడ్ పాఠశాలలో టీచర్లు విద్యార్థులనట్ల వ్యక్తిగతమయిన శ్రద్ధ వహించేమాట నిజమేననీ జాగా ప్రభుత్వ పాఠశాలలకు ఈ పాఠశాలలకు కొంత తేడా ఉంటున్నదనీ ముఖ్య మంత్రి అంగీకరించారు అనన్య సాహిత్యాన్ని పఠించటం వలన బాలురలో నేరతత్వం ప్రబలుతున్న విషయం ప్రస్తావనకు రాగా ముఖ్యమంత్రి అనన్య సాహిత్య నిరోధానికి బిల్లుతీసుకొని వైస్ ఛాన్సలర్లు మున్నగు వారిని విద్యావేత్తలు ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి తెలిపారు.

జాతీయీకరించబడిన పాఠ్యగ్రంథముల కొనడానికి ఎక్కువ ప్రయాస అక్కర లేకుండా మునిసిపాలిటీలు జిల్లాపరిషత్తులు ఎక్కువ సేల్స్‌డిపోలు పెట్టేట్లు తాము సలహా యిచ్చామని ఆయన అన్నారు.

కార్పొరేషన్-ప్రభుత్వం

ఎప్పటికప్పుడు ఏదో ఒక ఉత్పన్నమును గురించి హైదరాబాద్ కార్పొరేషన్‌కు ప్రభుత్వానికి నుడ్య అభిప్రాయ భేదములు రావడం ఆరోగ్యకరమయిన పరిణామంకాదని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. జి.ఓ. జారీ అయ్యేముందు మంత్రి మేయర్‌తోను కమీషనర్‌తోను చర్చించడం మంచిదంటూ ఆయన ఏమైనా కార్పొరేషన్ ఎన్నికయ్యే సంస్థయే కదా అన్నారు

సింగరేణి కాలరీవిస్తరణకై కేంద్రం అడిగిన ఋణాన్ని యివ్వకపోతే ఆ ఆవిస్తరణ కార్యక్రమం నిలివేయబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

మద్రాసు నుండి విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి కొరతను తట్టుకోడానికి నైవేలీ నుండి విద్యుచ్ఛక్తిని సప్లయి చేయాలిసిందిగా ఆంధ్రప్రదేశ్ పంపిన కోర్కెను మద్రాసు సానుభూతితో ఆమోదిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొరినంత శాకపోయినా కొంతవరకైనా మద్రాసు ఆదుకోవచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసన సభ

శాసనమండలి, రాష్ట్ర శాసనసభ ఒకేసారి సమావేశాలు జరుపుతాయనీ శాసనసభ సమావేశంకూడా జూన్ 14 ననే ప్రారంభమవుతుందనీ మంత్రులు అధికార కార్యక్రమాలు చూసుకోడానికి అనువుగా ఈ ఏర్పాటు జరిగిందనీ ఇటు శాసనసభకు అటుమండలికి వేఱువేరు కావడానికి మంత్రులు రెండుజట్లుగా ఏర్పాటవుతారనీ ముఖ్యమంత్రి నేడు వెల్లడించారు.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశాలు

ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు యీనెల 28న సమావేశమై మధురూరు, మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను పరిశీలిస్తుందని కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ సంజీవరెడ్డి నేడు తెలిపారు. మైసూరులో శ్రీ నిజలింగప్ప నాయకత్వ స్వీకారాన్ని గురించి కాంగ్రెసు బలమయిన రాష్ట్రానికు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసుకు వెన్నుపోటు పొడిచిన సంఘటనలు తయారయినందున డా॥ రామకృష్ణారావు నివేదిక తరువాత ఆ రాష్ట్ర వ్యవహారాలు బోర్డు పరిశీలిస్తుంది. ఆవసరమయితే కాంగ్రెసు కార్యవర్గం జూన్ 4న యీ సమస్యల్ని పరిశీలించగలదట ఎ.ఐ.సి.సి. జూన్ 5, 6 తేదీలలో సమావేశమయి నూతన కాంగ్రెసు అధ్యక్షుని విషయం తేల్చగలదనీ జూన్ 7వ తేదీన కాంగ్రెసు అధ్యక్ష బాధ్యతలనుండి వైదొలగ గలుగు శాసనీ ఆశిస్తున్నానని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

మద్యనిషేధ విస్తరణపై జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించాలి

మద్యనిషేధం అమలులోలేని ప్రాంతాలకు దానిని విస్తరింపచేయడాన్ని గూర్చి జాతీయాభివృద్ధి మండలి చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికిసూచించిందనిముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

మద్యనిషేధాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరింపచేయడం కేవలం డబ్బు సమస్య మాత్రమేకాదని ఇది పాలసీకి సంబంధించిన అంశం కనుక ప్రధాని నెహ్రూతోసహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిని పరిశీలించాలని మద్యనిషేధాన్ని పూర్తి దేశములో ఇప్పుడు అమలు పరచడమా? లేక యిప్పుడు మద్యనిషేధం అమలులో ఉన్న ప్రాంతాలలో దానిని ఇంకా సమర్థవంతంగా అమలు పరచడమా? అనేది తేల్చబడాలనిఅన్నారు వీరు.

మద్యనిషేధం పాలసీకి సంబంధించిన అంశమని కాంగ్రెసు ఈ విషయమై ఈవరకే నిర్ణయాన్ని తీసుకున్నందున తిరిగివెనక్కుపోవడంఉండబోదని స్పష్టం చేశారు.

లోకసభలో కేంద్రమంత్రి వాగ్దాన పరంపర

న్యూఢిల్లీ, మే 24

దేశం లో ఆహార పరిస్థితి యీనాడున్నంత సమృద్ధంగా మునెన్నడూ లేదనీ ప్రభుత్వ ధాన్యపు గోదాములన్నీ పూర్తిగా నిండి ఉన్నాయనీ ఎవరైనా ఆహార ధాన్యాల కొరతను కృతకంగా సృష్టించేట్లయితే తక్షణమే ప్రభుత్వంతనవద్దఉన్న ధాన్యాన్ని మార్కెటులోకి పంపి ప్రజల్ని ఆదుకుంటుందని నేడు లోక సభలో కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటించారు.

లోకసభలో ఆహారశాఖ పద్దులపై 10 గంటలపాటు జరిగిన చర్చకు నేడాయన జవాబిచ్చినప్పుడు అంగీకరించి పద్దు లామోదింపబడ్డాయి.

భారతదేశంలో 85కోట్ల ఎకరాలు సాగుబడికిందికి తేబడ్డాయనీ యింత విస్తృతమైన సేద్యభూమి ప్రపంచంలో మరెక్కడాలేదనీ శ్రీ పాటిల్ ప్రకటించారుకూడా. ఇకమీదట సేద్యానికి భూమిని విస్తరించడం కూడదనీ ఆడవుల పెంపకానికి భూమిని వాడాలనీ ఆయన అన్నారు.

చెట్టును నరకడం పాపం క్రింద పరిగణింపబడాలి. ప్రతి వారూ ఐదు మొక్కలను చెట్లను పెంచడం నేర్చుకోవాలి. ఐదుమొక్కల్ని చెట్లనూ పెంచలేనివాడు తనభార్యనే పెంచుచలేడు అని శ్రీ పాటిల్ ప్రవచించగా లోకసభవారు గొల్లున నవ్వారు.

గత మూడేళ్ళుగా ధరలు స్థిరీకరించబడినందువలనే ప్రణాళికలు విజయవంతమయ్యాయని శ్రీ పాటిల్ క్లెయిం చేశారు ఆహారధాన్యాలైనా సరే నగదు పంటలైనా సరే సరైన కిట్టుబాటు ధర రైతుకు లభించేట్లు చూస్తామని హామీయిస్తూ శ్రీ పాటిల్ ఎకరా ఫలసాయాన్ని అధికం చేయాలిందిగా రైతుల్ని కోరారు. రైతుకు కావలసిన ఎరువులన్నీ ఇప్పిస్తామన్నారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా ఆరోగ్యం దృష్ట్యా ప్రజలు ఆహారపు అలవాట్లను మార్చుకొని దేశాహార సమృద్ధికు తోడ్పడాలని శ్రీ పాటిల్ విజ్ఞప్తిచేశారు. పాశ్చాత్య దేశాల్లో 10 మంది ఉండే కుటుంబానికి ఏడాదికి టన్ను గోధుమ చాలునట. మన దేశ జనాభా యిప్పుడు 480 మిలియన్లు కాగా మన దేశంలో ఇప్పుడు పండిస్తున్న 830లక్షటన్నుల ధాన్యాలూ 8.0 మిలియన్ పశువులకు సరిపోవాల్సి ఉండగా లోటు ఉండడమేమిటని ఆయన అన్నారు.

దెహ్రాడూన్ అటవీ పరిశోధనా సంస్థను యూనివర్సిటీగా మార్చదలుస్తున్నట్లాయన తెలిపారు- మూడో ప్రణాళికలో మరోవాల్లు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు స్థాపించబడగలవనికూడా ఆయన పేర్కొన్నారు- చెరకుపంట అంతా చక్కెర ఫ్యాక్టరీలు వినియోగించుకొనేట్లు ప్రభుత్వం చూస్తుందనీ పళ్ళు సంవర్ధనకయి వీలు ఉన్నంత ధనం యివ్వబడుతుందనీ శ్రీ పాటిల్ తన ప్రసంగ వళాత్తు చేసిన వాగ్దానాల సందర్భంగా చెప్పారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి డా॥ రామసుభగ్ సింగ్ మాట్లాడుతూ నాల్గు వ్యవసాయ కళాశాలల్ని రెండు పశువైద్య కళాశాలల్ని కేంద్రం స్థాపించ దలుస్తున్నదన్నారు.

నాగార్జునకొండ మీద మ్యూజియం

స్తూపాలు ప్రాచీన నిర్మాణాల నమూనాల తయ్యారీకై దాదాపు 4 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, మే 24

నాగార్జునకొండ వద్ద గల చరిత్రప్రసిద్ధి కెక్కిన స్తూపాలు ప్రాచీన నిర్మాణాలు మొదలైనవాటితో నిపుణులసంఘం ఎన్నికచేసిన వాటిని కొండపైభాగాన అనువైన ప్రదేశాలలో తిరిగి వెలికొల్పడం జరిగింది. ఇంకా ఇతర చిన్నా, పెద్ద నిర్మాణాలు నమూనాలు కూడ తయారుచేశారు. ఇందుకుగాను దాదాపు రూ. 3,72,748 ల వరకు ఖర్చు అయింది. రాజపత్రిలో గల క్రొత్త వస్తు ప్రదర్శనశాలలో భద్రపరిచేందుకు అక్కడినుంచి వేటిని ఢిల్లీకి తరలించలేదు.

ఈవిషయాలు నిన్న లోకసభలో శ్రీ ఇ. మధుసూదనరావు అడిగిన ప్రశ్నకు శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఉప మంత్రి డాక్టర్ ఎమ్. ఎల్. దాస్ లిఖిత సమాధానంలో తెలియజేశారు

కాందిశీకులు పోలీసులకు ఘర్షణ

పన్నెండు మందికి గాయాలు

కలకత్తా, మే 24

ఇరువది వాల్గు పరగణాలలోని బెల్ మారియావద్ద కొందరు కాందిశీకులకు పోలీసులకు జరిగిన ఘర్షణలో ఐదుగురు కాన్‌స్టేబుల్‌లతో సహా పన్నెండు మంది గాయపడినారు. వీరిలో ఒకరిస్థితి తీవ్రంగా ఉన్నది.

కాందిశీకులు ఖాళీగా ఉన్న భూమిని బలవంతంగా ఆక్రమించారన్న సమాచారం అందినమీదట పోలీసులు అక్కడికి వెళ్ళారు. పోలీసులు అక్కడికి వెళ్ళగానే కాందిశీకులు వారిపై దాడి ప్రారంభించారట. కర్రలు రాళ్ళు వాడబడ్డాయని పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేశారని తెలుస్తున్నది.

విదేశీసహాయం దేశవిధానాల మార్చేందుకు వాడరాదు

అమెరికాసహాయంకోతపై బి.కె. నెహ్రూ ప్రకటన

న్యూయార్క్, మే 24

భారతదేశానికి ఇచ్చే సహాయంలో యునైటెడ్ స్టేట్సు సెనెట్ కమిటీ 90 మిలియన్ డాలర్ల కోతకోయడం వల్ల భారత అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావంపడగలదని యునైటెడ్ స్టేట్స్‌లోని భారత బి. కె. నెహ్రూ ఇక్కడ టెలివిజన్ కార్యక్రమములో పాల్గొంటూ తెలిపారు,

అంత మాత్రాన భారత ప్రభుత్వం అనుసరించే విధానంలో మార్పు ఉండబోదని విదేశీ సహాయం ఒక దేశపు వైదేశిక విధానాన్ని మార్చుటకు ఉపయోగింపరాదని వీరన్నారు. ఆ విధముగా విదేశ సహాయాన్నిపొందినవో తమను సహాయం పొందుతున్న దేశాలు అమ్ముకున్నటులే కాగలదన్నారు బి. కె. నెహ్రూ రెండు అగ్రరాజ్యాల కూటముల నుండి భారతదేశం అధిక సహాయాన్ని పొందడం లేదా? అని ప్రశ్నించగా వీరు లేదన్నారు. అగ్రరాజ్యాలు తమ ఆధీన రాజ్యాలకు ఇస్తున్న సహాయంలో తటస్థరాజ్యాలు పొందుతున్న సహాయాన్ని పోల్చి చూస్తే అతి కొద్ది అని చెప్పారు.

సమితిలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అమెరికా ఇస్తున్న సహాయంలో కోతకు కారణమైన్న విమర్శను ప్రస్తావిస్తూ కాంగోకు తమ సైన్యాన్ని పంపడానికి ఎవరూ ఇష్టపడని రోజుల్లో భారతదేశం తన సైన్యాన్ని పంపి చాలామంది అమెరికన్ ప్రజల ప్రాణాన్ని అమెరికా ధనాన్ని కాపాడిందన్నారు.

కోజికోడ్‌కు వచ్చిన 177 గురు పాకిస్తానీయులు

ఇంతవరకు 22గురు దేశాన్ని విడిచి వెళ్ళారట

న్యూఢిల్లీ, మే 24

కోజికోడ్ (కేరళ)కు వచ్చిన 177గురు పాక్ జాతీయులలో 22మంది యిదివరకే భారతదేశాన్ని విడిచి వెళ్ళారని నేడు లోకసభలో శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రశ్నకు దేశీయ వ్యవహారాలస్టేట్ మంత్రి శ్రీ బి-యస్-దాతార్ ప్రాతమూలక సమాధానమిచ్చారు 5 గురికి స్టిట్ నోటీసులియ్యబడినవనీ 17మందికి వ్యక్తిరేకంగా చర్యతీసుకోబడుచున్నదనుకూడా ఆయనతెలిపారు

మిగతా 140 మంది భారత దేశాన్ని విడనివెళ్ళరా? వెళ్ళనట్లయితే మార్గముగా వెళ్ళారో పరిశోధన జరుగుచున్నదని మంత్రి చెప్పారు.

హాంకాంగ్‌కు చైనా నీటి సరఫరా నిలిపివేత

హాంకాంగ్, మే 24

షుమ్‌చున్ డామ్ నుండి హాంకాంగ్‌కు నీటి సరఫరాను చైనా ఆపివేసింది.

ఈ బ్రిటిష్ కాలనీలో నీటిరేషనింగ్ 8 గంటలనుండి నాల్గుగంటలకు తగ్గించబడినప్పుడే ఇట్టి పరిస్థితి ఏర్పడవచ్చునని ఊహింపబడింది గత అక్టోబర్ నుండి చైనా హాంకాంగ్‌కు ఈ డామ్ నుండి రోజుకు 28 మిలియన్ గ్యాలన్‌ల నీరు సరఫరా చేసేది. రెండు సంవత్సరాలక్రిందట కురిసిన ఒప్పందాన్ని అనుసరించి కనీసం 5 బిలియన్ గ్యాలన్‌ల నీరును సరఫరా చేయవలసి ఉన్నది.

గుడ్సురైళ్ళు ఢీకొని 15 గురికి గాయాలు

మద్రాసు, మే 24

దక్షిణరైల్వే మద్రాసు-గుంతకల్లు సెక్షన్‌లోని శివరాంపురం క్రాసింగ్ స్టేషన్ వద్ద ఈ ఉదయం ఒక మిలిటరీ స్పెషల్ గుడ్సు రైలు, మామూలు గుడ్సురైలు ఢీకొన్న ప్రమాదంలో 15 మంది గాయపడినారు. రెండింజనులూ పాడయ్యాయి, 18 వ్యాగెనులు తలక్రిందులయ్యాయి. గాయపడిన వారిలో 10 మంది మిలిటరీ వారు, 5గురు రైల్వేవారు. ఈప్రమాదము వలన లోంబాయి మెయిల్ నందలూరు దగ్గర ఆపివేయబడింది. డూప్లికేట్ మెయిల్ ఒకటి రాయచూరు నుండి లోంబాయికి ఈపాయంత్రము మామూలువేళకు బయల్దేరింది

థాయిలాండుకు బ్రిటన్ న్యూజిలాండ్ సేనలు

బాంకాక్, మే 24

సీటో ఒప్పందం ప్రకారం థాయిలాండ్ రక్షణకు బ్రిటన్ తమదళాల్ని పంపుతున్నట్లు ఈరాత్రి థాయిలాండ్ రేడియో ప్రకటించింది.

న్యూజీలాండ్ ప్రభుత్వం కూడా వందమందికన్నా మించకుండా సైనికుల్ని థాయిలాండ్‌కు సహాయంగా పంపడానికి నిర్ణయించినట్లు ప్రధాని కీత్‌హోలియోకే నేడు వెల్లింగ్‌టన్‌లో ప్రకటించారు.

పశ్చిమ ఆసియాలోని భారతదౌత్యప్రతినిధులు

మే ఆఖరులో బీరుటులో సమావేశం

న్యూఢిల్లీ మే 24

పశ్చిమ ఆసియా దేశాలలోని భారత దౌత్య ప్రతినిధుల సమావేశం బీరుట్‌లో ఈ నెల 31, 81 వ తేదీలలో జరుగుచుందని విదేశ వ్యవహారాల డిప్యూటీ మంత్రి దినేశ్ సింగ్ ఆంధ్ర తెలుగు లోక్‌సభలో వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. అదే నాటికి భారతదేశ సంబంధాలు ఎలా బలపరచాలనే అంశాలు ఆ సమావేశములో చర్చింపబడుతవి.

ప్రధాని నెహ్రూ కాశ్మీర్ ముఖాలు

మే 20 వరకు పొడిగింపు

శ్రీనగర్, మే 24

ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీనగర్‌లో మరో 8రోజులు అధికంగా విశ్రాంతి తీసుకుంటూన్నారని తెలిసింది. మొదట 10 రోజులపాటు విశ్రాంతి తీసుకోవలెనని కాశ్మీర్ వచ్చారు మే 27 న ఢిల్లీకి తిరిగి వెళ్ళాల్సి యుండింది ఇంకా 8 రోజులు అధికంగా విశ్రాంతి తీసుకోదలచినందున మే30వ ఢిల్లీకి తిరిగివెళ్ళారు.

ఇండోర్ సెంట్రల్ జైలులో ఖైదీల తిరుగుబాటు

ఇండోర్, మే 24

ఇండోర్ సెంట్రల్ జైలులో దాదాపు 100 మంది ఖయిదీలుతమకు సౌకర్యాలు క్రమంగా కల్పించబడుట లేదని కేకలువేస్తూ గతరాత్రి దొమ్మీకిదిగగా జిల్లాపోలీసు, పోలీసు ప్లయింగ్ స్క్వాడ్లు సహాయార్థము రప్పించబడినవి

ఖయిదీలు మూడు గంటలపాటు నినాదాలుచేశారని జైలుఅధికారులు పరిస్థితి నదుపులోకి తేలేక గాలిలోకి మూడుపర్యాయాలు కాల్పులు జరిపారని, అట్టి కాల్పులు ఖయిదీలను పారద్రోలియుటకేనని జైలు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

కొందరు ముఖ్యనాయకులను బయటికి లాగప్రయత్నించిన వార్డన్‌లను కొన్ని బారక్‌లలోని ఖయిదీలు కొట్టారని, అట్టి ఖయిదీలు కొందరిపై జైలుఅధికారులు బలప్రయోగముచేసి అదుపులోకి తెచ్చుట జరిగిందని ఆయన అన్నాడు.

కలకత్తా విశ్వవిద్యాలయం ఎం.బి.బి.ఎస్ పరీక్షల రద్దు

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ప్రకటన

కలకత్తా, మే 24

మొన్న విశ్వవిద్యాలయ ఆవరణలో తమకు వ్యతిరేకంగా పోలీసు తీసుకున్న చర్యకు నిరసనగా కలకత్తా నగరములోని నాలుగు వైద్యకళాశాలల విద్యార్థులు నిన్న ప్రదర్శనలారంభించగా మే 29న ప్రారంభము కానున్న ఎం.బి.బి.ఎస్. ప్రథమ, ఫైనల్ పరీక్షలను రద్దుచేస్తూ కలకత్తావిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నిన్న ప్రకటన జారీ చేశాడు.

నిన్న 1500 మంది విద్యార్థులు తరగతులకు వెళ్లకుండా ఊరేగింపు జరిపి విశ్వవిద్యాలయ ఆవరణలో సమావేశమయ్యారు. వీరిలో 800 మంది విద్యార్థినులు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని. మెడికల్ ఫ్యాకల్టీడీన్‌ను తొలగించాలని సమావేశంలో తీర్మానించారు.

పరీక్షలను వాయిదా వేయాలని ప్రదర్శనలు జరిపిన వైద్య విద్యార్థులతో యితర కళాశాలల విద్యార్థులు కూడ సహకరించారు; మొన్న అరెస్టు చేసిన 127 గురిని జామీనుపై ప్రీఫెసిడెన్సీ మేజిస్ట్రేటు నిన్న విడుదల చేశాడు.

.....

కులింగుమెన్‌లో నాగ విద్రోహులకు రక్షణ దళాలకు ఘర్షణ

ముగ్గురు నాగ విద్రోహులమృతి యిద్దరికి గాయాలు

షిల్లాంగు, మే 24

నాగ ప్రాంత మోకోక్ ఖుంగ్ జిల్లా కులింగ్ మెన్ గ్రామంలో యీ మధ్య రక్షణ దళాలకు నాగ విద్రోహులకు జరిగిన ఘర్షణలో ముగ్గురు నాగవిద్రోహులు మరణించారని యిచటికి అధికారికత్యా వర్తమానమందింది.

కొందరు నాగ విద్రోహులు ధాన్యాలు సేకరించుటకు కులింగ్ మెన్‌లో ప్రవేశించగా గ్రామస్థులు సమీప మందలి రక్షణ దళాలకెరుకపరచారని. వెంటనే పైనికులు గ్రామంలోకి వెళ్ళి వారివద్దనుంచారని, తత్పర్యవసానంగా జరిగిన ఘర్షణలో ముగ్గురు చనిపోవుటేగాక యిద్దరు గాయపడ్డారని, మిగతా వారు కొన్ని ఆయుధాలను విడిచి పారిపోయారని ఆ వర్తమానములోవుంది.

ఆస్పత్రుల నిర్వహణ తరగతులు

లండన్, మే 24

మే 7 వ తేదీ నుంచి లండన్‌లో ప్రారంభమైన ఆస్పత్రుల నిర్వహణ తరగతులలో న్యూఢిల్లీ ఇర్విన్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంటు డాక్టరు పి. డిక్, ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరు డాక్టరు అబ్దుల్ ఖాదర్ పాల్గొంటున్నారు. బ్రిటిష్ సాంకేతిక శాఖ ఏర్పాటుచేసినది. ఈతరగతులను తరగతులు 12 వారాలు జరుగుతవి.

వృద్ధాప్యంలోనున్న కవులకు ఆర్థికసహాయం

హైద్రాబాదు, మే 24

కొంతకాలంక్రితం హైద్రాబాద్ నగరంలో కవిసమ్మేళనంద్వారా సేకరించబడిన రు. 800 పయోవద్ధులైన నలుగురు హైద్రాబాదు కవులకు యివ్వబడినవి.

కవిసమ్మేళన నిర్వాహకవర్గ సభ్యులు శ్రీయుతులు మఖ్దూం మొహియొద్దీన్, డా॥ రాజ్ బహద్దుర్ గౌడ్ జఫ్నీ అహమద్ శాబ్, సమియొద్దీన్ వృద్ధాప్యంలోనున్న కవులు సయ్యద్ హైదర్ పాషా, జాఫ్ ఖురేషి, మొహమ్మద్ అలీషాయిరా, శ్రీమతి ఖుర్షీద్ వాజిర్ గారలను నిన్న కలిసి ప్రతి యొకరికి రు. 200 ప్రకారం అందజేశారు.

థాయిలాండ్‌లో యు.ఎస్. సైన్యాలు

ఎప్పుడు ఖాళీచేయబడేది ముందుగా చెప్పలేమని ప్రెసిడెంటు కెన్నడీ

వాషింగ్‌టన్, మే 24

థాయిలాండ్‌లో యునైటెడ్ స్టేట్సు సైనికులు ఎంతకాలం ఉంటారని అనే ప్రశ్నకు సమాధానంయివ్వ ప్రెసిడెంట్ కెన్నడీ నిరాకరించారు. తమ ప్రభుత్వం అక్కడి పరిస్థితుల పరిశీలించవలసిఉన్నదని ఒక తడవ సైన్యాన్ని పంపిన తర్వాత అచ్చట పరిస్థితులు స్థిమితపడందే సైన్యాన్ని ఉపసంహరింప వీలుండదని ప్రెసిడెంట్ కెన్నడీ వివరించారు. అదీకాక థాయిలాండు నుండి యు.ఎస్. సైన్యం ఉపసంహరణ గూర్చి ముందు తోస్యము చెప్పలేమన్నారు.

శుభకృత్ సం॥ వైశాఖ బ॥ పంచమి ప 8-24 శ్రవణం సా 5-8 రా వ 8-52 మొ॥ 10-24 వరకు లో హి ణి కా త్రె (శాలివాహన శకము: 4-8 1884) 25-5-1962 శుక్రవారము

"తల్లి భస్త్రిక బీజంబు తండ్రి వెట్టు వంశధరణార్థముగ నిది వారి భంగి యేను బొత్తుల వాండ నయ్యిరువురకును వీరలం దిప్పుడెవ్వరి విడుచువాండ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

25 మే 1962

శుక్రవారము

కాటక ప్రాంతాలకై మూడేండ్ల పథకం

కరువులు, కాటకాలు, వరదల నెవి ప్రజలకు క్రొత్త కాదు ఇట్టి అరిష్టాల ప్రతి ఏడు వారు ఎదుర్కొన వలసి రావడంతో అవి సహజమైన విగా భరింప వలసినవిగా ఒక రకమైన నిస్తబ్దత ప్రజలలో వ్యాపించుతూ ఉన్నది. ప్రతి తడవ కాటక పరిస్థితులు ఏర్పడినప్పుడు మంత్రుల పర్యటనలు, పరిస్థితుల అభివృద్ధికి శాశ్వత చర్యలు తీసుకుంటామని ప్రకటనలుచేయడం, శిస్తు రెమిషన్‌లు తగ్గింపు రుణాల వసూళ్ళకై అభ్యర్థనలు వంటివి యథాలాపంగా జరిగిపోతూ ఉంటాయి.

అందువల్ల ప్రభుత్వం ఏదైనా క్రొత్త పథకాన్నో, కార్యక్రమాన్నో సిద్ధం చేయించిందనో లేక అమలు జరుపుతుందనో వార్తలువస్తే అవి వినడం లేక చూచి సంతోషించడం తప్ప ప్రత్యక్షంగా అవి ప్రజల అనుభవంలోనికి వచ్చేవరకు నమ్మకముండదు. ఆవిధంగా అమలు పరచబడి వాని ఫలితాలు అందుబాటులోనికి రావడానికి ఎన్నో అడ్డంకులుఅవరోధాలుఉంటాయి. కావున ఈరోజుల్లో జరిగే పనుల కన్నా ప్రచారపు స్థాయి ఎన్నో రెట్లు అధికంగా ఉంటున్నదని అంతా భావించాల్సి వస్తున్నది.

దేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుండినేటివరకు మంత్రులు మంత్రివర్గాలు ఎన్ని మారినా ఎన్ని ప్రణాళికల అమలు జరిపినా అన్ని సమస్యల పరిష్కారానికి కనీస అవసరాలు, ఆహార ధాన్యాలు, విద్యుచ్ఛక్తి, మంచినీటిలాంటి కొరతలు యథాప్రకారంగానే ఉండటమే కాదు పైపెచ్చు పెరిగిపోతున్నాయి. ఇంతకాలంగా తయారు చేయబడిన పథకాలు, చేసినఉపన్యాసాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మాత్రం కొదువలేదు, వీటి అన్నింటి వివరాలు అంకెలతోసహా ప్రతికలలో చూడటానికి మహా శేషుగా ఉంటాయి.

మన రాష్ట్రంలో కాటక పరిస్థితుల శాశ్వతంగా నిరోధించడానికి రు. 8 కోట్ల ఖర్చుతో కూడుకొన్న ఒక పథకం తయారు చేయబడిందనీ, దీనివల్ల కోటిన్నర ప్రజలకు ప్రయోజనం సమకూరుతుందని వార్త. ఆంధ్ర ప్రాంతంలోని కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోను, తెలంగాణాలోని మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, హైద్రాబాద్. నల్లగొండ జిల్లాలలోను మొత్తం పదితాలూకాలలో ఈ పథకం అమలు పరచబడుతుందని తెలుస్తున్నది,

కేంద్ర ప్రభుత్వం మూడవ ప్రణాళికా కాలంలో దేశంలో కాటక పరిస్థితుల నివారణకు ప్రత్యేకంగా కృషిచేయదలచి రాష్ట్రాలనుండి పథకాల్ని కోరింది. ఈపథకంపై అయ్యే వ్యయాన్ని పూర్తిగా కేంద్రమే భరింపనున్నది. కావునఅర్థికభారం రాష్ట్ర ప్రభుత్వంపై పడబోదని తలవాలి. దీనికి కేంద్రమంజూరి లభించి ఈప్రణాళిక పుణ్యకాలంలోనే ఇది అమలు జరిగితే కొంతలో కొంతయినా క్షామ పరిస్థితుల శాశ్వతని వారణకొరకు అవకాశం ఏర్పడవచ్చు.

సతతం కాటకానికిగురయ్యే ప్రాంతాలలో నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధికి, బావుల త్రవ్వకానికి, పశువుల పోషణ, భూసార రక్షణ, అడవుల పెంపకము, వ్యవసాయంలాంటి వివిధ పనులకు ఈముసాయిదా ప్రణాళికలో పేర్కొనినంత మొత్తాల ఖర్చుచేస్తే తప్పక ఆప్రాంతాల వారికి తగిన ప్రయోజనం లభిస్తుంది. ప్రజలు కోరుకునేది కాటక పరిస్థితుల శాశ్వత నివారణకాని, ఈ నివారణ కృషి శాశ్వతంగా కొనసాగడంకాదు. ఇట్టి పథకం విజయవంతంగా అమలు జరుగడానికి స్థానిక ప్రజల సహాయ సహకారాలు ప్రభుత్వానికి నిస్సందేహంగా లభించగలవు.

అమెరికాలోకి హాంగ్‌కాంగ్ నుండి కాందిశీకులు

అనుమతింపబడుచున్నట్లు కెన్నడీ వెల్లడి

వాషింగ్‌టన్, మే 24

హాంగ్‌కాంగ్ నుండి పెక్కు వేల మంది కాందిశీకులను అమెరికాలోకి అనుమతించుట జరుగుచున్నదని ప్రెసిడెంట్ కెన్నడీ నిన్న విలేకరుల సమావేశంలో చెప్పారు.

హాంగ్ కాంగ్. చానిపరిసరప్రాంతాలలో చేలకొలది కాందిశీకులను అమెరికాలోకి చేర్చుటకు అమెరికా కన్సులేట్ చర్యతీసుకున్నదని. ఈ విషయములో కాంగ్రెస్ ఆమోదముందని, హంగరీ, క్యూబాకాందిశీకులకు మల్లే వీరికి గూడా కోటా హక్కులుండవని కెన్నడీ చెప్పారు.

అమెరికా మిగులు ఆహారపదార్థాలను పొందేందుకై చైనానుండి అభ్యర్థనయేదీ రాలేదని, చైనాకు ఆహార పదార్థాలను సరఫరాచేయుటకు ముందు అసలు అవసరముందో లేదో, యెలా పంపకంచేస్తారో తెలుసుకోవాల్సివుందని ఆయన అన్నారు.

రేడియో లైసెన్సులు

పునరుద్ధరించని వారిని పట్టుకోవడానికి ప్రత్యేక కృషి

న్యూఢిల్లీ, మే 24

లైసెన్సు కట్టకుండా దొంగతనంగా రేడియోలు ఉపయోగిస్తున్న వారిని పట్టుకొనేందుకై తంతి తపాలాశాఖ అధికారులు ఈ నెల 4 వ తేదీనుంచి 10 వతేదీ వరకు ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక కృషి జరిపి ఇటువంటి 90 కేసులు పట్టుకొన్నారు ఈ సంవత్సరంలో ఇటువంటి దాడి జరగడం ఇదిరెండవసారి. మొదటిసారి ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసములో పదిరోజుల పాటు జరిగినదాడిలో 100 కేసులు పట్టుకొన్నారు. ఢిల్లీలో యితర ప్రాంతాలలో కూడా ఇటువంటి కేసులు పట్టుకోడానికి దాడులు జరుగవచ్చును.

రేడియో లైసెన్సు గలవారు లైసెన్సు కాలపరిమితి ముగిసిన వెంటనే తమకు సమీపంలో గల తపాలా కార్యాలయంలో మామూలు లైసెన్సు రుసుము, అవసరమైన సర్‌ఛార్జి చెల్లించి తమ లైసెన్సులు రిన్యూ చేయించుకోవాలి. ఇలా రిన్యూ చేయించుకోని లైసెన్సు దారులు 1885 లోని శాంతి టెలిగ్రాఫ్ చట్టం క్రింద శిక్షార్హులవుతారు.

సరియైన లైసెన్సులేకుండా రేడియో తమ ఆఫీసులో ఉంచుకోవడం కూడా భారత వైర్లెస్ టెలిగ్రాఫ్ చట్టం క్రింద నేరమే.



మైసూర్ రెవెన్యూ మంత్రి శ్రీ ఎం వి. కృష్ణప్ప పలమనేరు ప్రీఎక్స్‌టెన్షన్ బ్లాకు ప్రారంభోత్సవానికి ఈనెల 17వ తేదీన అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి ఈచిత్రంలో ప్రదర్శిస్తుండటాన్ని చూడవచ్చును.

భద్రతా మండలి సమావేశములో కాశ్మీర్ తీర్మానం

మే28న ప్రతిపాదించేందుకై ఘనా, ఐర్లాండ్‌పై పాక్ మిత్రదేశాల ఒత్తిడి

న్యూయార్కు, మే 24

మే 28న తిరిగ ప్రారంభము కానున్న భద్రతామండలి సమావేశంలో కాశ్మీరుపై తీర్మానాన్ని ప్రతిపాదించుటకు ఘనా, ఐర్లాండును పాక్ మిత్రదేశాలు ఒత్తిడి చేయుచున్నవని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది.

మొదట ఘనా అట్టి తీర్మానాన్ని ప్రతిపాదించుటకు అంగీకరించితర్వాత నిరాకరించిందట ఐర్లాండును కూడ యింతకు క్రితం తీర్మానాన్ని ప్రతిపాదించమని కోరగా అది పాక్ అభ్యర్థనమ మన్నించలేదు

పాక్ ప్రతినిధి జఫ్రుల్లా ఖాన్ మొన్న ఘనా, కొన్ని పశ్చిమరాజ్యాలతో సంప్రదింపులు జరిపారు. ఐర్లాండుతీర్మానాన్ని ప్రతిపాదించినచో మరికొన్ని దేశాలుగూడ ముందుకు రాగలవను నాశతో పాకిస్తాన్ దానిని ఒత్తిడి పెట్టుచున్నది

మధ్యవర్తిత్వము, సంప్రదింపుల ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశం ప్రతిపాదింపబడినచో అమెరికా తనకు సహాయపడుతుందని పాక్ ఆశిస్తున్నది.

తీర్మానమువల్లతనకు లాభంకలుగుతుందని పాక్‌కు నమ్మకంలేదు అయినా తీర్మాన ప్రతిపాదన జరిగినచో అదే భారత దేశంపై గొప్పవిజయమౌతుందట. అందువల్ల తర్వాతమనెప్పుడైనమితిలో కాశ్మీర్ సమస్యపై ఒత్తిడి చేయుటకు వీలౌతుందట. ప్రస్తుత మండలి సమావేశాలు కాశ్మీర్ సమస్యపై ఫలితాలను సాధించుకున్న ముందు ముందు అసమస్యపై ఒత్తిడి చేయుటకు వీలేయుండదని అభిజ్ఞవర్గాలంటున్నవి.

ఇది ఇలావుండగామే 28న భద్రతా మండలి సమావేశమవుతుందో లేదో యింకా గట్టిగా తెలియలేదు.

పశ్చిమ ఇరియన్‌లో తీవ్రపరిస్థితిఏర్పడినందున మండలి ఆ సమస్యను చేపట్టినచో కాశ్మీర్ సమస్య మూలకుపడిపోతుందని ఒక సభ్యుడు సూచన ప్రాయముగా అన్నాడు.

దుకాణాల చట్టాన్ని అనుసరించి ఫిర్యాదులు

హైద్రాబాద్ మే 24

హైద్రాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో ఆంధ్రప్రదేశ్ (-తెలంగాణా ప్రాంతం-)దుకాణాలు సంస్థల చట్టం నిబంధనలు జరుగని విషయాలను ఫిరియాదులను కార్మిక అసిస్టెంటు ఇన్స్పెక్టర్లు స్వీకరించడానికి తగినఏర్పాట్లు చేయబడ్డాయని హైద్రాబాదు దుకాణాలు సంస్థల ఇన్‌స్పెక్టరు ప్రకటించారు. ఈ విషయంలో ఫిర్యాదులు చేయదలచిన వారు అవసరమైతే హైద్రాబాదు సోమాజీగూడలోని దుకాణాలు, సంస్థల ఇన్స్పెక్టరుకు ఫోను నెం 84584 ద్వారా ప్రత్యేకంగా ఆదివారాలలో తెలుపవచ్చును. సికింద్రాబాదు. మచిలీకమాన్ బ్రాంచి ఆఫీసులలో ఆదివారాలలో కూడా ప్రాత మూలకంగా ఫిరియాదులు చేసే మునుపటిఏర్పాట్లు యథావిధిగా ఉన్నాయి. ప్రజలుయీ ప్రత్యేక యేర్పాట్లను వినియోగించుకోవచ్చు.

.....

వినియోగ ధరలసూచీ సంఖ్యలు

హైద్రాబాద్ మే 24

1962 మార్చితో పోల్చినపుడు, కార్మిక తరగతుల వినియోగ ధరల సూచీ సంఖ్యలు- బేస్ 1949 ఆగస్టు నుంచి 1944 జూలై- 100-1952 ఏప్రిల్ లో హైద్రాబాదులో ఒక పాయింటు -209 నుంచి110 కి-హెచ్చినది. వరగల్లులో 4 పాయింట్లు 286 నుంచి 282 కి-తగ్గినవి. నిజామాబాదులో 2పాయింట్లు-288 నుంచి 285 కి-హెచ్చినవి.

ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరం

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, మే 24

5వ ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరానికి గత సాయంత్రము ముఖ్యమంత్రి శ్రీఎన్. సంజీవరెడ్డి ఇచట ప్రారంభోత్సవం జరిపారు ఈ శిబిరము ప్రకృతి చికిత్స వైద్యశాల అధ్వర్యమున నిర్వహింపబడుచున్నది.

శిక్షణ పొందుచున్న అభ్యర్థుల్లో ఆంధ్రప్రదేశ్ వారేకాక బిహార్, మధ్యప్రదేశ్ వారు కూడ వున్నారు. శిబిర ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

ప్రకృతి చికిత్స వైద్యాలయమును ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ ప్రభుత్వ ప్రమేయం లేకుండా వైద్యశాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వము సహాయ పడుతుందని కూడ ఆయన హామీయిచ్చారు.

ప్రస్తుతం ప్రకృతి చికిత్సాలయం అద్దెభవనంలోనున్నది ఆ భవనాన్ని సమీప భూమిని ప్రభుత్వంకొని చికిత్సాలయానికి విశాలముగా నీయదలచిందని ఆరోగ్య మంత్రి తెలియజేశారు-

ఏలూరు మున్సిపల్ అధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానం

ప్రత్యేక సమావేశాన్నేర్పాటు చేయాలని 17 గురు సభ్యుల అభ్యర్థన

హైద్రాబాదు, మే 24

ఏలూరు మున్సిపాల్టీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య మరో 16 గురు యితర కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ యం, సూర్యనారాయణపై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రవేశ పెట్టుటకు నోటీస్ నిచ్చారు.

విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు మున్సిపాల్టీ ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటు చేయాలని ఏలూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను పారు కోరారు.

కౌన్సిల్ మొత్తం సభ్యుల సంఖ్య 32 1960 సెప్టెంబరులో శ్రీ సూర్యనారాయణ ఒకే ఒక ఓటు మెజార్టీతో నెగ్గారు.

.....

రష్యా నుండి యుద్ధ విమానాలను కొనాలి

కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గం సూచన

న్యూఢిల్లీ, మే 24

రష్యా నుండి భారతదేశం ఎమ్ ఐ. జి. జెట్ యుద్ధ విమానాలను కొనుటకయి జరుపుచున్న చర్చలపట్ల బ్రిటన్, అమెరికా దేశాల ప్రవర్తన మనదేశ అంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనేలాగుందని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యనిర్వాహకవర్గం అభిప్రాయ పడింది

బ్రిటన్, అమెరికాల ప్రవర్తనను లక్ష్యపెట్టకుండా యుద్ధ విమానాలను కొని జాతీయ రక్షణ దళాలను శక్తివంతమొనర్చుట చాల ముఖ్యమని కేంద్ర కార్యనిర్వాహక వర్గం సూచించింది. కార్యనిర్వాహక వర్గ సమావేశము యీ సూచనను నిన్నటి సమావేశంలో చేసింది.

గుంటూరుజిల్లాలో మే 24, 25 తేదీలలో ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి పర్యటన రద్దు అయింది

లావోస్‌లో యు.ఎస్. ద్విముఖ పాత్ర

నవ చైనా వార్తా సంస్థ విమర్శ

హాంగ్‌కాంగ్, మే 24

థాయిలాండ్‌కు అమెరికా విమాన మరియు పదాతిదళాలు పంపబడటంపై నవచైనా వార్తా సంస్థ ఈ విధంగా వ్యాఖ్యానించింది;-

అగ్నేయ ఆసియాను ఒకప్రయోగ క్షేత్రంగా చేసుకొని కెన్నడీప్రభుత్వం యుద్ధ జ్వాలల రగిలించదలుస్తున్నది. పరిమితమైన మేరలో యుద్ధ కార్యకలాపాలు కొనసాగించాలన్నదే కెన్నడీ ప్రభుత్వ విధానము. థాయిలాండ్‌కు యునైటెడ్ స్టేట్సు ఏదో అనుకోకుండా యాదృచ్ఛికంగా తన సైనిక బలాల పంపలేదు. ఇది క్రమబద్ధంగా కొనసాగింపబడుతున్న కుట్ర.

దక్షిణ వియత్‌నామ్‌లో కన్నా లావోస్‌లో యునైటెడ్ స్టేట్సు ఎక్కువ చిత్తులమారిగా ద్విముఖంగా వ్యవహరిస్తున్నది. ఒకవైపు సంప్రదింపులద్వారానే లావోస్ సమస్య పరిష్కారాన్ని తాము కాంక్షిస్తున్నామని చెప్పుతూ మరోవైపు ఫౌమి నౌ సావాన్ గ్రూపుకు ఆయుధాల సరఫరా చేస్తున్నది. మరి అనవసరమనుకుంటే లావోస్ అంతర్యుద్ధములో జోక్యం కలిగించుకుంటున్నది.

.....

చైనారాయబార కార్యాలయంచే భారత వ్యతిరేక ప్రచారం

పి. ఎస్. పి. సభ్యుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మే 24

న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయము భారత వ్యతిరేక ప్రచారము సాగిస్తున్నందుకు నిన్న లోకసభలో పి ఎస్. పి. సభ్యులు తీవ్రముగా విమర్శించారు.

పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని కూడా ఒక సభ్యుడు సూచించాడు.

భారత దేశానికి వ్యతిరేకముగా చైనా యెన్నిచర్యలు తీసుకున్నా భారతప్రభుత్వము ప్రతిచర్యలకు దిగనందుకు శ్రీ హెచ్. వి. కామత్ విచారము వెలిబుచ్చారు. చైనా రాయబార కార్యాలయము భారత వ్యతిరేక విషయాలను ప్రచురించకుండా ప్రీ-సెన్సార్‌ను విధించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు సూచించాడు.

దుబ్బాక గ్రామమునకు విద్యుచ్ఛక్తి

దుబ్బాక, మే 24

దుబ్బాకగ్రామమునకు విద్యుచ్ఛక్తి కావాలని గతమూడేండ్లనుంచి స్థానిక నాయకులు ఎంతో కృషిసల్పగా తుదకు మొన్నటి జనరల్ యెన్నికల ముందు విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటువారు మంజూరీ యిచ్చి, గ్రామములో వీధి స్తంభములు పాతి. తీగెలు వేయుట. వ్యవసాయ బావులకు కరెంటు ఇచ్చుటకు తగు యేర్పాటుచేయుట, గృహములలో వైరువేయించుట యిల్యాది పనులు పూర్తిచేసివారు. ఫిబ్రవరి 1962 నెలలోనే ఎలక్ట్రిసిటి ప్రారంభోత్సవము జరుపబడునని కావలసిన ప్రచారము జరిగినది కాని అవి అంతటితోనే ఆగిపోయి చందుర్నికయి చకోరిపక్షుల్లా యెదిరి చూస్తున్న ప్రజానీకాన్ని విద్యుద్దీప వెలుతురు లభించక చీకటిగానే వుండిపోయినది.

ఈ డిపార్టుమెంటువారు తీగెలన్నీ గ్రామములో వేయించి, విద్యుచ్ఛక్తిని నడిపించవుంటారు. కొంత మంది పంపుసెట్లకు హాల్టర్లు తెప్పించుకొని గూడా సిద్ధముంచారు.

కాని గ్రామస్థులంచువారు ఇందుకయి చెల్లించవలసిన రుసుము డిపార్టుమెంటుకు చెల్లించ నందున విద్యుద్దీప ప్రారంభోత్సవము జాలదని తెలుస్తున్నది.

(ఆ వి.)

అల్జీరియాలో మరణాలు

అల్జీర్స్ మే 24

నిన్న అల్జీరియాలో తిరుగుబాటుదార్ల చర్యలవల్ల 88మంది చనిపోయినారు. 68 గాయపడినారు. చనిపోయినవారిలో 81 మంది ముస్లిలు, ఒకస్త్రీ ఉన్నారు. వీరుకాక ఆరుగురు యూరోపియన్‌లు చనిపోయారు.

అల్జీర్స్ లో ఈహింసా చర్యలవల్ల 26గురు చనిపోయారు, 48 మంది గాయపడినారు.

ఒరాన్‌లో 9 మంది చచ్చారు. బోనులో ముగ్గురు చనిపోయారు.

థాయిలాండ్‌కు సైన్యాన్ని పంపుతూ అమెరికా తీసుకున్న చర్య

గొప్ప యుద్ధానికే దారి తీయవచ్చని రష్యాప్రతినిధి హెచ్చరిక

జెనీవా, మే 24

లావోస్‌లో తలెత్తిన క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా థాయిలాండుకు సైన్యాన్ని పంపుతు అమెరికా ప్రెసిడెంటు కెన్నడీ తీసుకున్న చర్య గొప్పయుద్ధానికే దారితీయవచ్చని రష్యా ప్రతినిధి వలేరియన్‌జోరిన్ నిన్న యిచట అన్నారు.

17 దేశాల నిరాయుధీకరణ సమావేశములో యుద్ధనివారణ చర్యలో తీసుకోవలసిన ప్రయోగిస్తామని మొదటే ప్రకటించుట, బాంబులు వేయు విమానాలను యుద్ధనౌకలను థాయిలాండ్ కంపుట చేయుతాయని స్వీడిష్ ప్రతినిధి చేసిన సూచనకు రష్యాప్రతినిధి సమాధానమిస్తూ పై విధముగా హెచ్చరించారు.

అమెరికా సేనను థాయిలాండులోకి పంపుతామని ప్రెసిడెంటు కెన్నడీ మొదటే ప్రకటించారని, అట్టి ప్రకటనల వల్ల యుద్ధము నివారింపబడుతుందని అనుకోనలేమని ఆయన అన్నారు. తర్వాత యే అంశాలను చర్చించారో నిరాయుధీకరణ సమావేశము పరిశీలించునపుడు వలేరియన్ జోరిన్ పై విధముగా అన్నారు.

గోదావరిడెల్టాలో నూనెకైసర్వే

ఇంతవరకు నూనె ఉన్నట్లు తేలలేదట

న్యూఢిల్లీ మే28

ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిడెల్టా ప్రాంతంలో జరిపిన సర్వేవల్ల యింతవరకు నూనె లభ్యమగు సూచనలేవీ అగుపించలేదని నిన్న లోకసభలో శ్రీ ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు గనులు, ఇంధనశుమంత్రి శ్రీ కె.డి. మాలవీయ వ్రాతమూలక సమాధానమర్చారు.

.....

థాయిలాండ్‌కు ఆస్ట్రేలియా సైన్యం

క్యాన్‌బెర్రా మే 24

థాయిలాండ్‌లో ఆస్ట్రేలియా సైన్యాలుంచబడుతాయిని ఆస్ట్రేలియా విదేశీ వ్యవహారాల మంత్రి నిన్న యిచట ప్రకటించాడు.

ఆస్ట్రేలియా, సంపే దళములో యెట్టి సైనికులుండాలో థాయిలాండ్‌తో చర్చించ బడుచున్నదని ఆయన చెప్పాడు. 160గురితోపాటు 12 జెట్ విమానాలు పంపబడునని భావించబడుచున్నది.

పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీల విషయంలో 3వ తరగతి రద్దు

విశ్వవిద్యాలయాలతో గ్రాంట్స్ కమిషన్ చర్చలు: డా॥ శ్రీమాలి వెల్లడి

న్యూఢిల్లీ, మే 24

పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీల విషయంలో 3వ తరగతిని రద్దుచేయాలను ప్రతిపాదనను విశ్వ విద్యాలయాల గ్రాంట్సు కమిషన్ విశ్వవిద్యాలయాలతో సంప్రదించుచున్నదని విద్యా మంత్రి డా॥ శ్రీమాలి నేడు లోకసభలో చెప్పారు.

గ్రాంట్సు కమిషన్ యేర్పాటు చేసిన పరీక్షల సంస్కరణ కమిటీ మాస్టర్స్ డిగ్రీలో 3వ తరగతిని రద్దు చేయాలని, 1, 2 తరగతులనే ప్రస్తుత స్థాయిలలో మంచాలని సిఫార్సు చేయగా కమిషన్ అంగీకరించిందని మంత్రి తెలిపారు.

3వ తరగతిని రద్దు చేయుటవల్ల విద్యాస్థాయి పడిపోదని డా॥ శ్రీమాలి అన్నారు. ఇంతవరకు మూడవ తరగతిలో ఉత్తీర్ణులయిన పోస్టు గ్రాడ్యుయేట్ పట్టభద్రులను తిరిగి పరీక్షకు అనుమతించాలని లోగా గ్రాంట్సుకమిషన్ విశ్వవిద్యాలయాలను సంప్రదించగా కొన్ని ప్రతిపాదనలను వ్యతిరేకించినవట.

ఆంధ్ర, జాదవపూర్, మద్రాసు, వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు 3వ తరగతిని రద్దుపరచుటకు అంగీకరించినవని, మిగతావిశ్వవిద్యాలయాలుగూడా సంప్రదించబడుచున్నవని డా॥ శ్రీమాలి చెప్పారు.

మూడవతరగతిని రద్దుపరచు ప్రతిపాదనను బి. ఏ, మెట్రిక్యులేషన్ పరీక్షలకు గూడా వర్తింపజేయు విషయమై పరిశీలించాల్సి యుందని గ్రాంట్సు కమిషన్ యింతవరకు పరిశీలించలేదని డా॥ శ్రీమాలి తెలిపారు.

రోజూ 90, వేలగాలన్ల ఐస్‌క్రీమ్ తయారుచేసే యంత్రం

లండన్ మే 24

2,50,00,000ల మందికి సరిపోయే 90,000 గాలన్ల ఐస్ క్రీమ్‌లోలా తయారుచేసే యంత్రం ఒకటికి వచ్చిమ ఇంగ్లండ్‌లోని గ్లూసెస్టర్‌లో ఇటీవల వాడుకలోనికి వచ్చినది ఐస్ క్రీమ్ తయారుచేయడానికి అవసరమయ్యే 69 ముడిపదార్థాలలో ఏవి ఎంతెంత ఉన్నదీ యంత్రమే 'నిర్యుఫ్ మేదరు' సహాయముతో తెలియజేస్తుంది. చక్కెర, కొవ్వులను యంత్రమే శుద్ధి చేస్తుంది. క్రిందటి సంవత్సరం ఈయంత్రంలో కొంతభాగమే పనిచేసినది. అయినా పా 1,00,000లు చేసే ఐస్ క్రీమ్ ఎగుమతి చేయడానికి తయారైనది.

.....

3 లక్షల సాంకేతిక పదాల తయారీ

కేంద్ర హిందీ డైరెక్టరేటు కృషి

న్యూఢిల్లీ, మే 24

కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు చెందిన కేంద్ర హిందీ డైరెక్టరేటు 1963 డిసెంబరు వరకు రూపొందించిన దాదాపు 3 లక్షల పదాల "సాంకేతిక పదాల ఇంగ్లీషు-హిందీ సమగ్రపట్టిక" ను తయారుచేసింది. ఇందులో 1870 పుటలువుంటాయి. ఈపడాది జూన్‌లో అది అమ్మకానికి సిద్ధమవుతుంది.

ఈ పదాలను ప్రవీణులతో కూడిన వివిధ సంఘాలు రూపొందించాయి. ఆ పదాలు ఈవిషయాలకు సంబంధించినవి. పరిపాలన, వ్యవసాయం, మనుష్యశాస్త్రం, పురావస్తుశాస్త్రం, క్యాంటింగు వృక్షశాస్త్రం, రసాయనశాస్త్రం, పౌరశాస్త్రం, సివిల్ ఇంజనీరింగు, వాణిజ్యశాస్త్రం, రక్షణశాఖ, దౌత్యవ్యవహారాలు. ఆర్థిక శాస్త్రం, విద్య, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు భూగోళం చరిత్ర సమాచ

నేటి రాత్రి నేటి రాత్రి

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో థియేటర్లు నిండిపోవుచున్నవి.

శరత్‌చంద్ర ఛటర్జీస్ అలోక్ భారతీ ప్రొడక్షన్స్:

సాతేలాభాయ్

(హిందీ)

తా: గురుదత్, ప్రణతిఘోష్, రాజ్‌కుమార్, వివిన్‌గుప్త, కన్హయ్యలాల్, ఎస్. ఎన్. బెనర్జీ, హనీఇరాని, పరోష్‌ఇరాని మొ:

పాటలు: సంగీతం: దర్శకత్వం:
శైలేంద్ర అనిల్ బిశ్వాస్ మహేశ్ కౌల్

ఐ సంత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-15, 6-15 9-30.

మరియు మోహన్ రాజ్‌మహల్ హనుమాన్
వరంగాబాద్ జాల్నా మహబూబ్‌నగర్
(Bahar) త్రిమినీ విడుదల.

6 వ సంయుక్త వారం

బొంబై-కా-చోర్

నౌరంగ్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్

—మూనీస్ విడుదల.

6 వ సంయుక్త వారం



తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ. మీనాకుమారి.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

లక్ష్మి సుందర్ మోహన్
వరంగల్ ఖమ్మంమెట్. నిజామాబాద్.

రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

5 వ సంయుక్త వారం

విశ్వశాంతి పిక్చర్స్

దశావతారములు

(తెలుగు)

సంగీతం: దర్శకత్వం:
పామర్తి పి. జి. మోహన్

రీగల్ రాహత్ మహల్
ఖైరతాబాద్ ముషీరాబాద్

ఆటలు: 2-30, 6.00, 9-30.

మరియు రామా- వరంగల్

రేపటి నుండి: శ్రీ వెంకటలక్ష్మి- ఖమ్మంమెట్

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

లేఖావళి

దుబ్బాకకు అదనపు బస్సుల అవశ్యకత

అర్యా,

మెదకు-సిద్దిపేట రూటులోగల దుబ్బాక గ్రామమునకు ఒక సంవత్సరం నుండి, ఉదయం సాయంత్రం బస్సులను ఆర్. టి. సి. డిపార్టుమెంటు నడుపుచున్నది కాని, దినదినము ప్యాసింజర్లసంఖ్య పెరుగుచున్న కారణంగా ఉదయం బస్సుకు ప్రతిరోజు సగంమంది ప్రయాణీకులు మిగిలిపోవుచున్నారు. దుబ్బాక గ్రామము బ్లాకు సమితి కేంద్రమై, వహకార సంఘాల నిలయమై చుట్టుప్రక్కల గ్రామాలకు సమీపమైయున్నందున, బస్సు ప్రయాణీకులసంఖ్యక్రమంగా పెరుగుచున్నది. యిట్టి ప్రయాణీకుల సౌకర్యార్థం మరో రెండు బస్సులను-అనగా మెదకు నుండి ఉదయం 7-30 కు బయలుదేరు బస్సు, సిద్దిపేటనుండి మ: 12-30 లకు బయలుదేరు బస్సు ఈరెంటిని దుబ్బాకకు డైవర్షను చేయాలని ఆర్.టి.సి అధికారులతో మనవిచేసుకోగా, వారు మంజూరీ యిచ్చి పర్మిట్ల శాంక్షను గురించి ఎన్.టి.ఎ. కార్యాలయముకు పంపినారు పైంపేబిల్ బుక్కులో గూడా ఈ అదనపు రెండు బస్సులను నడుపునట్లు చేసినారు.

కాని ఎన్.టి.ఎ నుండి యింతవరకు గూడా పర్మిట్లు విడుదల కాలేదు. ప్రజల సంక్షేమంకోసం మంజూరీ అయిన బస్సులను, పర్మిట్లగొడవవలన నడుపబడనందువలన ప్రజానీకమునకు చాలా యిబ్బందులు కలుగుచున్నవి. యింత మాత్రపువని గురించి యిలా జాప్యము జరుగుట చాలా విచారకరము.

కాన ప్రభుత్వమువారు దుబ్బాకకు పై నదహరించిన అదనపు బస్సులను నడిపించుటకు వెంటనే తగు వ్యవస్థ చేయవలెనని కోరుచున్నాను.

ఇట్లు
టి. బాలరాజు

.....

మెసర్స్ కల్పసూర్యనారాయణ
ఉత్సవగంజ్ అండ్ కమిషన్ వర్తకులు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 24
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)		
పాలకుర్రులు బియ్యం	55-00	68-00
గుజ్జులు	59-00	60-00
నెం. 19 నెంబర్లు	51-00	57-00
దొడ్డు బియ్యం	47-00	51-00
గర్కులు	52-00	59-00
వానకరాంలు	55-00	57-00
బంగారు తీగెలు	63-00	68-00
గొట్టెబియ్యం	42-00	45-00
24 నెంబర్లు	64-00	66-00
ఎన్.కె.కె. బియ్యం	63-00	65-00
కొత్తపాంబర్లు	64-50	74-00
పాతపాంబర్లు	85-00	94-00
కుసుమ బియ్యం	57-00	58-00
పచ్చజొన్నలు	37-00	38-50
చప్పిజొన్నలు	38-00	41-00
తెల్లజొన్నలు	42-00	47-50
సమపు		180-00
కందులు పెద్దవి	50-50	53-25
కందులు చిన్నవి	47-00	48-80
మినుములు	72-00	78-50
సెనగలు	45-00	43-50
పెసలు	51-00	53-50
ఉలవలు	28-50	31-00
శెట్లం	44-00	50-00
తెల్లమిరపకాయలు	126-00	220-00
చింతపండు	65-00	90-00
పుల్లిగడ్డ	10-00	11-75
యెల్లిగడ్డ	72-00	78-00
తెల్లనువ్వులు	106-00	125-00
ఆముదాలు	58-00	63-50
ధనియాలు	58-00	64-00
కుసుమలు	54-00	57-50
ఇలాతిపల్లు పెద్దది	102-00	104-00
ఇలాతిపల్లు నం: 19	78-00	82-00
జన్మి గోధుమలు	55-00	61-00
శర్బతి గోధుమలు	56-00	58-00
పప్పుగిలకలు	84-00	88-00
కందిపప్పు పెద్దది	69-00	71-00
కందిపప్పు చిన్నది	65-00	66-00
పెసరపప్పు	54-00	57-00
మినుపపప్పు	105-00	106-00
పనసపప్పు	72-00	74-00
పల్లీ మూసు 10 కిలో	18-62	18-12
కల్లుపిండి	25-00	26-00

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారిచంద్రయ్య
ఫోన్ నెం. 4690

హైదరాబాదు, మే 22

బంగారం 10 గ్రాం	127 25
అశోక్ చిప్ ,,	127-50
వరను	100-00
వెండి (100)	226-00
వెండిచిల్లర	2-80

ఇండియా-చైనా సరిహద్దు సంఘటనలు

1958 నుండి కల్గిన నష్టాలు

న్యూఢిల్లీ, మే 24

1958నుండి ఇండియా చైనా సరిహద్దులో భారత సైనికులకు కలిగిన నష్టాన్ని గూర్చిన వివరాలు నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఇవ్వబడినవి.

రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ వాకమూ లకంగా సమాధానమిస్తూ ముగ్గురు సైనికులు ప్రమాదాల్లోను మరోముగ్గురు న్యుమోనియా వల్లను చనిపోయారని భారత సరిహద్దు దళాలు మరియు అస్సాం రైఫిల్స్‌కు చెందిన పన్నెండుమంది సైనియులతో జరిగిన సరిహద్దు సంఘటనలలో చనిపోయారని ఒకరు కాన్పించడంలేదని ఇండియా టైమ్స్ సరిహద్దు పోలీసులలో నలుగురు గాయపడినారని తెలిపారు. గైనావడంలో జరిగిన నష్టాలివరాలు మనకు తెలియవన్నారు శ్రీ మీనన్.

హుజూరునగరులో త్యాగరాజోత్సవాలు

హుజూరునగరు, మే 24

శ్రీ త్యాగరాజ చతుర్థ వార్షికోత్సవాలు ఇక్కడ మే 14, 15, 16 తేదీలలో విజయవంతంగా జరిగినవి. ఉత్సవాలను మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వి. పున్నారావు ప్రారంభించారు. శ్రీయుతులు నార్ల రాజు సీతారాంచంద్రరావు, గాయం సీతారాంరెడ్డి (మున్సిపల్ అధ్యక్షులు) డా: జ్యోతి అధ్యక్షులుగా వుండి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమ సందర్భంలో స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీ అక్కిరాజు వానుదేవరావు హుజూరునగరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. ఎం. వి. అప్పారావు ఉత్సవ కార్యనిర్వాహకవర్గ కార్యదర్శి శ్రీ వి. రాంకోటేశ్వర్రావు ఆహ్వానసంఘ సభ్యులు శ్రీ కె. వి. రెడ్డిగారు మానవుడి జీవితంలో సంగీతానికిగల ప్రాధాన్యత గురించి ఉపన్యసించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి యస్. రెడ్డి తమ సందేశాన్నిఇస్తూ కళాభివృద్ధికి పరిషత్ చేయగలిగిన సహాయమంతా చేస్తుందని, హుజూరునగరులో ప్రతి సంగా శ్రీ త్యాగరాజ ఉత్సవాలు నాల్గు సంవత్సరాలనుండి జరుగుతున్నందుకు తమ సంతృప్తిని వెల్లడించారు.

ఉత్సవాలు 14 వ తేదీ ఉదయం 9-30 గంటలకు శ్రీ వ్యాసం చెన్నకృష్ణ భాగవతార్ ప్రారంభ ప్రార్థనా శ్లోకగానముతో ప్రారంభమైనవి.

ఈ మూడురోజుల్లోనూ శ్రీయుతులు యం లక్ష్మణాచార్యులు, వి. విశ్వం గంధం చిన శ్రీ రాములు, కర్నాటక సంగీత కచేరీలు చేశారు. శ్రీయుతులు అల్బర్టు, లక్ష్మణాచార్యులు, గంధం నర్సయ్య, రుక్కయ్య, రాములమ్మ, కృష్ణ, పి. సరస్వతి, లలితసిస్టర్స్, డా: జ్యోతి లలితసంగీత కచేరీలు చేశారు.

శ్రీ పాతూరి మధుసూదనరావు, శ్రీ వ్యాసం చెన్నకృష్ణ, శ్రీ బొప్పరాశివరామకృష్ణ శ్రీ పెంటపాటి పర్వేశ్వర్రావు శ్రీ యం. వి. ఎస్. ఆచార్య కుమారి విరాట్ల సుబ్బలక్ష్మి పార్వతీకళ్యాణం; భక్తఅంబరీష; భక్త పోతన: కృష్ణరాయబారం: సీతాకళ్యాణము; కీచకవధ హరికథలను చెప్పారు.

మూడురోజులూ నిర్వహించబడిన కవిసమ్మేళనములో శ్రీ పాతూరి మధుసూదన్ రావు; శ్రీ రామ కవచం సత్యనారాయణ; శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, శ్రీ చల్లా చంద్రమౌళిశాస్త్రి, శ్రీ కె. నర్సింహారెడ్డి; శ్రీ ఎ. వెంకటేశ్వర్లశాస్త్రి; శ్రీ వారణాసి వెంకటనారాయణ శాస్త్రి పాల్గొన్నారు.

శ్రీ వేముల నర్సింహం; శ్రీ షేక్ హుసేన్ పార్టీల సన్నాయి కచేరీలు శ్రీ వి నర్సింహం ప్లూటుకచేరి జరుపబడింది.

కర్నాటక లలిత సంగీతకచేరీలకు ప్రక్కవాద్యాలు వయొలిన్; మృదంగము; కంజిర; ఘటం మొదలగునవి శ్రీయుతులు సంగీతమీరా, పురుషోత్తమాచార్యులు; గంధం రామదాసు; కోవ సుబ్బారావు; గోపీనాథ్; గంధం చిన శ్రీరాములు; పూజారి మల్లయ్య; రేడియో ఆర్టిస్టు శ్రీ అన్నవంపు గోపాలం మొదలగువారు వాయించారు.

ఆధ్యాత్మిక విషయాలపై రెండు ఉపన్యాసాలుకూడా ఏర్పాటు చేయబడినవి "రాముడు-రావణుడు" అనే విషయంపై మిర్యాలగూడెంపూటి కలెక్టరు శ్రీ భూపాల్ రావు ఉపన్యసించారు. "భక్తి-ఆసక్తి - ఆత్మశక్తి" విషయంపై శ్రీ జి. రాంరెడ్డి ఉపన్యసించారు.

శ్రీ కొండా సత్యం దళంవారు "కొల్మిలియుద్ధం" అను బుర్రకథ శ్రీ వి. రామారావుగారు "నిరుద్యోగి" ఏకపాత్రాభినయం; శ్రీ ఆర్. వెంకటరెడ్డి "విఫల ప్రణయం" ఏకపాత్రాభినయం చేశారు. శ్రీ నవ్యకళామండలి వారు "శాంతి" అను నాటికను ప్రదర్శించారు-

ఈ మూడురోజులూ శ్రీ ఎం-వి-ఎస్- ఆచార్యగారి పార్టీ సుప్రభాతం చేసింది. ప్రతిరోజూ ఉత్సవాలలో దాదాపు 8 వేలమంది ప్రజలు పాల్గొన్నారు- ఈ ఉత్సవాలని మిత్ర ప్రత్యేకమైన బెంజాల్ నిర్మించబడి విద్యుద్దీపాలు; దూరశ్రవణ యంత్రాలు అమర్చబడినవి- శ్రీ గాయం సీతారాంరెడ్డి (మున్సిపల్ అధ్యక్షులు) అధ్యక్షులుగా శ్రీ పి- రాంకోటేశ్వర్రావు కార్యదర్శిగా 38 మందితో ఒక కార్యనిర్వాహకవర్గము శ్రీ దొంతిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షుడుగా డా: జ్యోతి కార్యదర్శిగా 28 మందితో ఒక ఆహ్వాన సంఘం ఏర్పడి ఈ ఉత్సవాలను విజయవంతం చేయుటకు కృషి చేసినవి-

కర్నూలు జిల్లాలో మంచినీటి కొరత

న్యూఢిల్లీ, మే 24

ఆంధ్రప్రదేశ్‌లోకర్నూలుజిల్లాలోని ఆలూర్ పత్తికొండ, దోర్నిజాచలం తాలూకాలలోని గ్రామాలలో భారీ యెత్తున మంచినీటికొరత ఏర్పడిందా అని నిన్న లోకసభలో శ్రీ వెంకట సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు అవునని సమాధానం చెప్పారు.

జాతీయ గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్యపథకాలనుతమప్రాంతాలకు విస్తృతం చేయవలసిందని ఆలూర్ పంచాయత్ సమితి అధ్యక్షుడు కర్నూలుజిల్లా పరిషత్తు కార్యదర్శి రాష్ట్రప్రభుత్వానికి అభ్యర్థన పంపుకున్నారని ప్రశ్నలో మరో భాగానికి సమాధానముగా ఉపమంత్రిచెప్పారు.

పశుత్వ చర్యలను గురించి ప్రస్తావిస్తూ, పత్తికొండ తాలూకాకు జాతీయ నీటిసరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమం యిదివరకే విస్తృతము చేయబడిందని అక్కడి 97 గ్రామాలలోనూ 67 గ్రామాలలో నీటిసరఫరా పథకాల నిర్వహణ పూర్తి అయిందనీ, తక్కిన గ్రామాలలోకూడా పని కొనసాగుతోందనీ, ఆలూరు దోర్నిజాచలం తాలూకాలలో గ్రామాలకు తాత్కాలిక చర్యగా మంచినీటిని సమకూర్చేందుకు రిజర్వాయిర్లు జిల్లాపరిషత్తు కృషిచేస్తున్నాయని కూడా డాక్టర్ రాజు తెలియజేశారు.

రావుల్ సలాన్‌కు జన్మఖైదు

ప్యారిస్, మే 24

అల్జీరియావిప్లవకారుల సంస్థనాయకుడు మాజీజనరల్ రావుల్ సలాన్‌కు ఫ్రాన్సు ఉన్నత సైనిక న్యాయస్థానం జీవిత కారాగారవాస శిక్షను విధించింది.

మెదకు డిపోకు బస్సుల సరఫరా

దుబ్బాక, మే 24

ఆర్. టి. సి. అధికారులు మెదకు డిపోకు చాలినన్ని బస్సులు యివ్వకపోవుటవలన, సరియైన టైములలో బస్సులు నడుపలేక పోవుచున్నవి. క్రొత్త క్రొత్త రూట్లకు బస్సులను పంపాలని ఆదేశాలిచ్చినప్పుడు. ప్రస్తుతమున్న బస్సులు చాలవు. కనుక ఇంకకనీసముఒక డజను క్రొత్తబస్సులను మెదకుడిపోకు సరఫరాచేసిన పరిస్థితి మెరుగు కాగలదు. (ఆ.వి)

వ్యవసాయ కార్మికులు గుడిసెల ప్రజల సమస్యలు

పరిష్కారానికిదేశవ్యాపిత సత్యాగ్రహ ఉద్యమం

రాయ్‌పూర్, మే 24

భూములులేని కార్మికులు, వ్యవసాయకృతి, పట్టణాలలో గుడిసెలలో నివశించేవారి సమస్యలపైన రిపబ్లికన్ పార్టీ దేశవ్యాపితంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తే నిర్ణయించింది. ఈసమస్యల పరిష్కారానికి సత్యాగ్రహాని ప్రారంభించే ముందు రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాల గవర్నర్లు ముఖ్యమంత్రులతో సంప్రదిస్తారు.

రిపబ్లికన్ పార్టీ ప్రధానకార్యదర్శి బి సి ఖోబ్రాగాడె ఎం. పి. ఈ పార్టీ మహారాష్ట్రశాఖ అధ్యక్షుడు బి. గాయక్వాడ్ ఎం.పి.నిన్న ఈఅంశాన్ని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. మన దేశంలో పదికోట్ల ఎకరాలభూమి పేద్యయోగ్యమైనది ఉన్నా అదిపంచబడలేదని వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలు గూడా లభించడం లేదని వీరన్నారు.

పెద్ద పట్టణాలలో ఉండే ప్రజలకు ప్రత్యామ్నాయ వసతి చూపబడటం లేదు. ఇది కూడా తీవ్రమైన సమస్యే అని ఈ నాయకులు అన్నారు.

సత్యాగ్రహాన్ని ప్రారంభించే ముందు తమ పార్టీ ఆయా రాష్ట్రాలకు ప్రతినిధివర్గాల పంపి గవర్నర్లు ముఖ్యమంత్రులతో చర్చించగలదన్నారు.

పశ్చిమ ఇరియన్‌పై సంప్రదింపులు

సుకర్నో జాన్‌డిక్సెలకు ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్కు, మే 24

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోకు డచ్ ప్రధాని జాన్ డిక్సెకు ఎల్స్‌వర్తు బంకర్‌తో పశ్చిమ ఇరియన్ సమస్యపై త్వరలో సంప్రదింపులు ప్రారంభింపవలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అపీల్ చేశారు.

బంకర్ పశ్చిమ ఇరియన్‌పై చేపే ప్రతిపాదనల వీరు తమ సంప్రదింపుల ప్రాతిపదికగాతీసుకోవాలని ఉథాంట్ కోరారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

కర్నూల్ టౌన్ రైల్వే స్టేషన్ వద్ద 1-7-1962 నుండి రెండు సంవత్సరముల కాలం సైకిల్ స్టాండ్ నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు, రిజిస్టర్ పోస్టు, తిరుగుసీదుతో, డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి అడ్రసును వ్రాసి కవరుపైన "కర్నూల్ టౌన్ వద్ద సైకిల్ స్టాండ్ కొఱకు టెండర్" అని వేర్కొని 6-6-1962 లోపు కార్యాలయమునకు అందునట్లు పంపవలెను. టెండర్లు 7-6-62 సా: 3-0 గం: సికింద్రాబాద్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో తెరువబడును.

పూర్తి వివరములకు స్టేషన్ మాస్టర్, కర్నూల్ టౌన్, సెంట్రల్ రైల్వే లేక డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారితో సంప్రదించవచ్చును.



రెండు బాల్ బేరింగులు
ఉషా పంకాల
మన్నికను ద్విగుణీకృతము చేయును

మీరు సీలింగు పంకాను కొనేటప్పుడు దానికి రెండు బాల్ బేరింగులు ఉన్నవని రూఢి చేసుకోండి.

- రెండు బాల్ బేరింగులు నిశ్శబ్దముగా పనిచేయుటలో సాయపడును.
- రెండు బాల్ బేరింగులంటే చిరకాలపు మన్నిక

ఉషా నేడమ్మబడు అత్యంత ప్రసిద్ధమైన పంకా

జే ఇంజనీరింగ్ - వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

JE 45 TEL

ఏజంట్లు:
(1) మెసర్స్: ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్., 67-3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
(2) మెసర్స్: నథూలాల్ జి, 67/ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

Bhupi Som 32 ba



ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్
కార్యాలయం,
అప్జల్‌గంజ్, హైద్రాబాదు దక్కన్
తి. 19-5-1962.

ప్రకటన

ఈ కళాశాలలో 1-7-62 నుంచి ఆరంభమయే శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సులో ప్రవేశానికి తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. ఈ కోర్సుకి సంబంధించిన దరఖాస్తుఫారాలు ప్రాస్పెక్టస్ సాధ్యప్రవాహికలను యీ కళాశాల సాంఘిక నిరోధక వైద్యప్రొఫెసర్ కార్యాలయంనుంచి రూ 1ని కౌంటర్ వద్ద రొక్కంగా కొని మనియార్డరు ద్వారాగాని మాత్రం చెల్లించి పొందవగును మనియార్డరు కూపనులలో అభ్యర్థుల పూర్తి పేరు. చిరునామాలను విడి అక్షరాలలో వ్రాయవలెను. దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఉస్మానియా వైద్యకళాశాల, హైదరాబాదు చిరునామాకు పంపవలెను. చిరునామాలు, అభ్యర్థుల పేరు స్పష్టంగా లేని దరఖాస్తులు నిరాకరించబడును. ఫారమ్‌లను సరఫరా చేయమని పూరికే కోరినప్పుడు, యెట్టి చర్య తీసుకొనబడదు. శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సులో ప్రవేశానికి కావలసిన కనీసార్హతలు దిగువ యివ్వబడినవి. పూర్తి నియమ నిబంధనలు ప్రాస్పెక్టస్‌లో యివ్వబడినవి.

అర్హతలు:- హెచ్. ఎస్. సి. లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత.

వయస్సు:- 1-7-62 నాటికి అభ్యర్థులకు 16 సంవత్సరాలు దాటి 28 సంవత్సరాలలోపు వయస్సు వుండాలి.

దరఖాస్తు ఫారాలను సాంఘిక, నిరోధక వైద్యశాఖ నుంచి 1-6-1962 నుంచి 11-6-62 వరకు- రెండు రోజులు కలుపుకొని- ఉదయం 10-30 గం. ల నుంచి మధ్యాహ్నం 2 గం. ల వరకు కార్యాలయం పనిచేసే రోజులలో యే రోజునైనా కొనుక్కోవచ్చును.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు, 5-6-62 నుంచి 20-6-62 వరకు కార్యాలయం గల రోజులలో యేరోజునైనా ఉదయం 10-30 గం. ల నుంచి మధ్యాహ్నం 2 గం. ల వరకు తీసుకొనబడును.

ఇంటర్వ్యూకి యెన్నిక చేయబడిన అభ్యర్థులకు, ఆ విషయం తెలియచేయబడుతుంది. వారు ఇంటర్వ్యూకి తమ స్వంత ఖర్చుపై నిర్ణీతమైన తేదీకి రావాలి.

సం. వి. చలపతినాయుడు,
ప్రిన్సిపాల్,
ఉస్మానియా వైద్యకళాశాల, హైద్రాబాద్.

10 వ సంయుక్త వారం

కమల్ — హైద్రాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
ఆటలు. 2-30, 6-00, 9-30.
శ్రీనివాస్ — వరంగల్
అశోక్ — నిజామాబాదు
—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

476.4 మీ (740 కిలోసై)

మే 26 శనివారం

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే). 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ: (విజయవాడ నుండి రిలే). 7-30 విజయవాడ వలె. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే). 1-30 లలిత సంగీత: ఎ. శ్రీనివాసన్. 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె. 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి. 3-30 బాలానందము, 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నవరస్ (ఉర్దూలో కార్యక్రమము), 7-00 తె-వా. 7-15 ఉర్దూలో కార్యక్రమము. 7-25 తెలుగు ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే). 7-40 ప్రాదేశిక సుగమ్ సంగీత్, 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతము, 8-15 ఆంగ్లంలో చర్చాగోష్ఠి. 8-30 రేడియో న్యూస్ రిల్, 8-40 విరామ సంగీతము, 8-45 తెన్పుకో తగ్గ వార్తలు వార్తా సమీక్ష, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 ఎస్. ఎస్. రాజు, 2 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3 30 హైదరాబాదు ఎవలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె. 8-00 గాత్రసంగీతం, 8-15 హైదరాబాద్ ఎవలె 9-15 మారిన జీవితాలు వాటిక రచన: ఎస్. కేశవస్వామి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

నాగపూర్ మున్సిపల్ ఎన్నికలు:-

కాంగ్రెస్ నుండి 60 మంది కార్యకర్తల బహిష్కరణ

నాగపూర్, మే 24

నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జరుగనున్న ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున నాగపూర్ నగరంలోని 60 కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ సంస్థ నుండి ఆరు సంవత్సరాలకై తొలగింపబడినారు. ఈవిధంగా కాంగ్రెస్ సంస్థ నుండి తొలగింపబడినవారిలో నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆరుగురు కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్నారు.

నాగపూర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డబ్ల్యు. డి. గవండే ఈ సమాచారాన్ని వెల్లడిచేస్తూ నాగపూర్ పట్టణ కాంగ్రెస్ సంస్థలోని చెడు శక్తులన్నిటిని పరిశీలించి సమర్థించదగ్గారు. క్రితంఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలలో క్రమశిక్షణకై ఎట్టి నిబంధనలు చేయనందున ఇప్పుడు మితిమీరిపోయానని వీరు తెలిపారు.

నాగపూర్ మేయర్ పన్నాలాల్ దేశ్‌రాజ్ మరికొందరు ఆతని అనుయాయులు గూడ కాంగ్రెస్ అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా రహస్య ప్రచారాన్ని గావిస్తున్నారట. మేయర్ ను కాంగ్రెస్ సంస్థ నుండి ఎందుకు తొలగించివేయరాదో వంజాయిని ఇచ్చుకోవలసినదని నోటీసు ఇవ్వబడినటులు శ్రీ గవాండే తెలిపారు.

జూన్ పదవ తేదీన నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతవి.

కొత్త పదవుల కల్పనపై నిషేధం

న్యూఢిల్లీ. మే 24

ప్రభుత్వ శాఖలలో కొత్త పదవుల కల్పనపై విధించిన నిషేధాన్ని ఈ ఏడాది డిసెంబరు నెలాఖరువరకు పొడిగించారు. ప్రభుత్వశాఖలలో పొదుపు [illegible] చేయడానికి 1960 జనవరిలో యీ నిషేధం విధించారు. 1961 వ సంవత్సరంలో కూడా దానిని అమలులో పెట్టారు

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ. 7-30 చెంబోలు వెంకటశాస్త్రి: వీణ. ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, (హైద్రాబాదు నుండి రిలే), 1-00 వనితావాణి, 1-30 శాస్త్రీయ సంగీతము. 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3 00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 విద్యానేత్రగా వెంకట రత్నం నాయుడు వ్రాసినంగము కె. రామశాస్త్రి 7-40 ఫిల్మ్ సంగీతము, 7-45 ధర్తీకేలాల్ నాటిక (హిందీ), 8-00 ఆంగ్లంలో చర్చాగోష్ఠి. 8-15 ఫిల్మ్ సంగీతము, 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8 40 విరామ సంగీతము, 8-45 హైద్రాబాద్ వలె, 9-00 ఆం-వా, 9-15 నాటిక (హైద్రాబాదు నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే). 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సిరియా మంత్రివర్గం నుండి ఇద్దరి రాజీనామా

కైరో, మే 24

5 వారాలక్రితం యేర్పడిన సిరియా మంత్రివర్గంలోని విదేశీయాంగమంత్రి అద్‌నన్ ఎల్ అజ్‌హరి, అంతరంగిక మంత్రి అబ్దెల్ హలీం ఖద్దూర్ రాజీనామాలిచ్చారనిడమాస్కస్ రేడియో మొన్నరాత్రి ప్రకటించింది.

సిరియాను యితర అరబ్ దేశాలతో ముఖ్యంగా అరబ్ రిపబ్లిక్‌తో లీన మొనర్చుటపట్ల జాప్యం జరిగినందుకు నిరసనగా పైమంత్రులు రాజీనామాలిచ్చారట- ప్రెసిడెంట్ కుద్సీ లీన మొనర్చగలనని మొదట హామీ యిచ్చినా అందుకై కృషిచేయుట లేదని ఆరోపించనైనది-

శాశ్వతాలిక ప్రభుత్వం అరబ్ రాజ్యాలతో సేరువిషయమై వ్రియత్నించుటలేదని మంత్రివర్గం పర్యాటు చేసి ప్రత్యేక కమిటీ సభ్యులుకూడ యిద్దరు రాజీనామాలిచ్చారట. అరబ్ యూనియన్ భవిష్యత్ విధానాన్ని రూపొందించుటకు యీ కమిటీ ఉద్దేశించబడింది-

పై రాజీనామాలన్నీ సిరియా ప్రభుత్వము పటుతరంగాలేదని ఋజువు పరచుచున్నది-

సిరియాలోని అన్ని విదేశీ బ్యాంకులను సిరియా ప్రభుత్వం తిరిగిజాతీయం చేసిందని ప్రకటించబడింది-

తెలుగులో బోధనాతరగతులు

హైద్రాబాద్, మే 24

శంకూనిపేట ఉన్నతపాఠశాల (వరంగల్లుజిల్లా) లో ప్రభుత్వోద్యోగులకై నడుపబడుతున్న తెలుగు బోధనా కేంద్రాన్ని మమ్నూరు (వరంగల్లుజిల్లా) లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మార్చాలని ప్రభుత్వం ఆదేశించింది.

చిత్రసమీక్ష:

"ఆరతి"

సేవా త్యాగాలకూ నిష్కల్మష ప్రేమకూ కావలమయిన స్త్రీ హృదయంజీవితవిషవలయాలనెన్నింటినైనా ఛేదించుకొని ఒక పరిపూర్ణతను, పాపిత్యాన్ని నంతరించుకొని సమాజాన్ని సంస్కరించగల శక్తిని ప్రదర్శించగల దన్న సత్యాన్ని రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి "ఆరతి" చిత్రం ప్రతిపాదిస్తుంది. ప్రేమకూ ప్రతీకారానికి మధ్యజరిగే సంఘర్షణను మనస్తత్వ చిత్రణకు ప్రాధాన్యమిస్తూ పాశ్చాత్యానుకరణల చాయలపోని సంగీతంతో పూర్తి భారతీయ వాతావరణంలో దర్శకుడు ఫణిమజుందార్ చిత్రించాడు.

ప్రకాశ్ (అశోక్‌కుమార్), ఆరతి (మీనాకుమారి) అత్తబంధువులు, డాక్టర్లు: ఆరతి తండ్రి ప్రకాశ్‌ను విదేశాలకు పంపి బ్రెయిన్ సర్జరీ చదివిస్తాడు. ఆరతినిచ్చి పెళ్ళి చేయాలనుకుంటాడు. ప్రకాశ్‌కూడా ఆరతినే ఆరాధిస్తాడు. కాని ఆరతిజీవితంలోకి దీపక్ (ప్రదీప్‌కుమార్) అను సాంఘిక కార్యకర్త, కవి ప్రవేశిస్తాడు. ఆమె మమత దీపక్‌వైపు మొగ్గుతుంది. దీపక్ కుటుంబం ఘోరపరిస్థితుల కూడలి అసహనపు పుట్ట; గయ్యాళి అయిన వదిన (శశికళ). అవిటి కుర్రవాడు, సరైన పెంపకంలేని పిల్లలు నానా గందర్గోళస్థితి. ఆరతి ఆకుటుంబపు రెండోకోడలుగా ప్రవేశించి అతి ఓర్పుతో కుటుంబాన్ని చక్కదిద్దుతుంది. పెద్ద చదువులు చదివినా భారతవారి కుటుంబ సంస్కారాలని నిరూపిస్తుంది. ప్రకాశ్ ఇక గత్యంతరంలేక మరోవనితను (ప్రీన్‌కన్వల్)ను వివాహమాడుతాడుగాని మనస్సంతా ఆరతిమీదనే ఉంటుంది. ఆరతి తోడికోడలు తన అసూయా ద్వేషాల సహజగుణంతో దంపతుల మధ్య శంకలు పుట్టిస్తుంది. ఆరతిని వెళ్ళగొట్టిన దీపక్ మనస్సు బాగుండక తిరుగుతూ రాగుకింద పడతాడు. బ్రెయిన్ సర్జరీ అవసరమై ప్రకాశ్‌ను ఆరతి అర్థిస్తే తనకు వీజుకింద ఆరతి సాంగత్యాన్ని కోరాడు ప్రకాశ్, కాని చివరకు ఆత్మహత్యకు ఆరతిపూనుకునే సమయంలో ప్రకాశ్ పశ్చాత్తాపపడతాడు. కథ సుఖాంతమవుతుంది.

ఈచిత్రంలో ముఖ్యంగా పేర్కొనదగినది శశికళ నటన. మీనాకుమారి ఆరతిగా తన సహజనైపుణ్యాన్ని ప్రదర్శించింది- ప్రదీప్ కుమార్, అశోక్ కుమార్‌లు తమ పాత్రిణ్ణి యథోచితంగా పోషించారు. రాజేంద్రనాథ్, విజయాచౌదరి, మహమూద్‌లు చిత్రంలోని హాస్యభాగాన్ని పోషించారు. రోషన్ లాల్ నాగరత్ సంగీతం, మజూరి లిరిక్స్, విశ్వామిత్ర ఆదిల్ సంభాషణలు (అక్కడక్కడా నెమ్మార్ సహించిన మోటు వాక్యాలున్నప్పటికీ) చిత్రానికి ఆకర్షణ తెచ్చాయి.

గుజరాతీలో ప్రపుల్ దేశాయి వ్రాసిన సంస్కార లక్ష్మిఅను నాటకాని కిది సినీ అనుకరణ దీన్ని చిత్రీకరించడంలో మానవీయతకు, భారతీయతకు గౌరవం యికల్పించిన ఫణిమజుందార్ కృషి ప్రశంసనీయం.

రాజశ్రీ పిక్చర్స్ వారా యీ ఉత్తమ కుటుంబ చిత్రం నేటి నుండి రాయల్, మినర్వాల్లో విడుదలవుతున్నది.

వరంగల్ జిల్లా లోకల్ బ్రైబరీస్ అధారటీ అధ్యక్షత

వరంగల్, మే 24

వరంగల్ జిల్లా లోకల్ లయిబ్రరీస్ అధారిటీ అధ్యక్షుడుగా వరంగల్ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు శ్రీ అడవాల సత్యనారాయణ ఎన్నికయినారు-

నూలువలలు తయారుచేసే కొత్తరకం యంత్రము

లండన్, మే 24

ప్రకృతిసిద్ధంగా ప్రత్తితో వడికే నూలు దారంతోతయారు చేసేవలలంటి గట్టివలలను కృత్రిమ నూలుతో తయారు చేసే యంత్రమును బ్రిటిష్‌లోని ఒక సంస్థ తయారు చేసినది. ప్రపంచంలో యిటువంటి యంత్రాలలోయిదే మొదటిది.

23 వ సోలో వారం
సుబోధ్ ముఖర్జీ వారి
జంగ్లీ (ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా: షమ్మీకపూర్, సైరాబాను.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ - జైకిషన్
దిల్‌షాద్ — హైద్రాబాద్
అజంతా — సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
10 వ వారము.
దీపక్ - లాహూర్.
4 వ వారము.
అమర్‌ఛాయా చిత్రమందిర్ జాల్నా.
8 వ వారం!
చంద్రకాంత్ — రాయ్‌పూర్
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేడు మ॥ 12-00 కు గొప్ప విడుదల
జైఆర్ట్ పిక్చర్స్
గంగా (హిందీ)
తా: మేకమ్ కుమార్, కుమారి నాజ్, చంద్రశేఖర్, మోహన్ ఛోటె. ఉల్లాస్, ముక్రి తదితరులు,
సంగీతం క్యాణ్‌జీ ఆనందజీ. ముఖ్యపాటలు ఆనంద్. దర్శకత్వం ప్రమోద్ చక్రవర్తి.
ప్యాలెస్ — హైద్రాబాద్
అలంకార్ — సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-30, 6-30, 9-30.
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
(Bahar)
—అంబికా ఫిలిమ్స్ ద్వారా విడుదల.

ప్రేక్షకుల కోర్కెపై తిరిగి
నేడు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల
ప్రభాత్- హైద్రాబాద్
విజయ ప్రొడక్షన్స్
* జగదేకవీరుని కథ * తెలుగు
తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, కమలాకుమారి, గిరిజ, రేలంగి.
ఆటలు: 2-30, 6-00, 9-30. —విజయ విడుదల.

నేడు మ॥ 12-00 నుండి బ్రహ్మాండమైన విడుదల
మానవుని అసూయ, దురభిమానములపై రోసి జీవితమునే త్యాగము చేసిన స్త్రీ పవిత్రగాథ.
రాజశ్రీ ప్రొడక్షన్స్ ఆరతి
దర్శకత్వం: ఫణి మజుందార్ — సంగీతం: రోషన్ — పాటలు: మజూరి
తా॥ అశోక్‌కుమార్ మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, శశికళ, పీస్‌కమల్, జాగిర్దార్, రాజేంద్రనాథ్, విజయచౌదరి, మహమూద్.
రాయల్ — హైద్రాబాద్
మినర్వా — సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-0, 3-0, 6-15, 9-30.
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-0, 6-15, 9-30
రెండు థియేటర్లలోను ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.
ఆకర్షణీయమైన క్యాలెండర్లు
ఆరతి చిత్రంలో నటించిన మీనాకుమారి ఫోటో క్యాలెండర్లు థియేటర్ల ఆవరణలో 0-50 పైసలకు. ఆరతి సినిమా టిక్కెట్లు కలిగియున్నవారు 0 25 పైసలకు పొందవచ్చును.
మరియు స్టేట్ — బొరంగాబాద్. తిరందాజ్ — గుంటూరు. దీపక్ — లాహూర్.
—రాజశ్రీ పిక్చర్స్ విడుదల.



హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం
తేది 24-5-62

1962 మే 18వ తేదీనాటి అజెండాకు సంబంధించిన అనుబంధఅజెండా

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ద్విసభ్య సమావేశం 1962 మే 28 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు దారుస్సఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరిగేప్పుడు ఈ దిగువఅంశాలు కూడా పరిశీలింపబడుతాయి:

580 పాతనగరం అభివృద్ధికై రు. 50 వేలు కేటాయింపును గురించి శ్రీ మహ్మద్ అహ్మద్ ప్రతిపాదన.

590 మునిసిపల్ కౌన్సిలర్లకు ప్రత్యేక టెలిఫోన్ యేర్పాటును గురించి శ్రీ దేవేంద్రపురి గోస్వామి ప్రతిపాదన.

600 రాష్ట్రపతిచే సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహావిష్కరణను గూర్చి శ్రీ కె. లక్ష్మీనారాయణ ప్రతిపాదన.

కార్యదర్శి
హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

12వ సంయుక్త వారం
కుటుంబములకు ఉత్తమ పౌరాణిక చిత్రం.
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్: భీష్మ
తా: ఎన్. టి. రామారావు, అంజలిదేవి, గుమ్మడి, రేలంగి, కాంతారావు, హరనాథ్, ప్రభాకర్ రెడ్డి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు — నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు.
అశోక్ — హైద్రాబాద్
మనోహర్ — సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు మార్కండేయ-వరంగల్
—పూర్ణా రిలీజ్

నేడే సా॥ 3-0 గం॥ బ్రహ్మాండమైన విడుదల
శ్రావ్యమైన సంగీతము, ఇంపైన పాటలు, ఉత్తమ వినోదమునిచ్చు మహత్తర చిత్రం
ఉషా ఫిలిమ్స్ * భాగ్యవంతులు * తెలుగు
తా: రాజసులోచన, జి. వి. సరోజ, లక్ష్మీరాజ్యం ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. ఆర్. రాధ, ఎమ్. ఎస్. నంబియార్,
సంగీతం: ఘంటసాల — నిర్మాత: కె. వి. ఆర్. చౌదరి — దర్శకత్వం: పి. నీలకంఠం
దీపక్ మహల్ - హైద్రాబాద్
చిత్రా - సికింద్రాబాద్
నేడు మూడాటలు: 3-00, 6-30 రాత్రి 9-30
ప్రభాత్- బర్మింగ్‌హామ్. శ్రీ ప్రభాత్ టాకీస్ - నిజామాబాద్ —వాణి విడుదల.

Edited Printed and Published by N. Narothamarao M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad Ap